నవలిక



ఆరెకపూడి(కోడూరి) కౌసల్యాదేవి

**"హాయ్! ఇందిర వచ్చేసింది భవానీ." ఉత్సాహంగా ప్రవేశించిన బలరాంనూ ఆ వెనకనే వచ్చిన ఇందిరనూ ఆనందాతిరేకంతో విప్పారిన నేత్రాలతో చూచింది భవాని.**

**"ఆఁ ఆఁ. అక్కా వచ్చేశాను. ఇక నీకు చక్కటి విశ్రాంతి; నీ సేవ; వేళకి మందులూ, భోజనం; కాదనేందుకు వీల్లేదు. నెల్లాళ్ళకి నిన్ను మామూలు మనిషిని చేసేస్తాను చూస్కో."**

**గలగల పరుగులిడే సెలయేరే ఇందిర!**

"అక్కా చెల్లెండ్రు మాట్లాడుకోవచ్చుగానీ; మరీ ఆ సూట్ కేసూ, హాండ్ బ్యాగూ వహితంగా మంచంపై కూర్చుంటే ఎలా, అక్కను చూచిన ఆనందంతో? ఇటు తే అవి."

ఇందిర చేతిలోని వస్తువులను తీసుకుని, నవ్వుతూ నిష్క్రమించాడు బలరాం.

"ఏయ్. లే. లే ఉషా. ఏమిటీ మొద్దునిద్ర?" భవానీ శయ్యకు కొద్ది దూరంలో ఉయ్యాలలో నిద్రపోతూ పసిబిడ్డను అల్లరిగా లేపింది.

"నిద్రపోవేమ్. మవ్వీలోపు స్నానం చెయ్యి. అదిలేస్తే ఒక్కపని ఔతుందా?"

"నో నో; నేనున్నచోట నిద్ర, బద్ధకం, రోగం వగైరా నాన్సెన్స్ పనికిరావు."

అప్పటికే ఉషను లేవదీసి ఎత్తుకోవడం కూడా జరిగిపోయింది.

క్రొత్త ముఖాన్ని పరీక్షగా చూచి చూచి, ఆత్మీయురాల్ని చూచినట్లు సంతోషం వ్యక్తపరచింది ఉష మనోహరమైన నవ్వుతో.

నిండుగా నవ్వింది భవాని.

"ఈ యింట్లోలేని ఆనందమూ, పోయిన కళా మళ్ళీ నీతో ప్రవేశించినట్లుంది ఇందిరా!"

## 2

ఉషను శుభ్రంగా స్నానం చేయించి, చక్కటి దుస్తులు తొడగి ఎడమ చేతిపై ఎత్తుకుని ముద్దాడుతూ భవానీ గదిలోకి వచ్చింది ఇందిర.


"అక్కా. పాలు చల్లారబెట్టి వచ్చాను. తీసుకొస్తాగానీ, మవ్వీలోపుగా మందు వేసేసుకో."

మాత్రలూ, మంచినీరూ యిస్తూ, ఎంతకూ వాటిని అందుకోని భవానీని విడ్డూరంగా చూచింది ఇందిర.

భవానీ రెప్పవేయక తదేకంగా చూస్తోంది ఉషవైపు.

"ఏమిటి మరీ అంత యిదిగా చూస్తున్నావ్ నీ కూతుర్ని, ఇదివరలో చూడనట్లుగా?" ఆశ్చర్యంతో కంటి రెప్పలు అల్లల్లాడిస్తూ అడిగింది ఇందిర.

డొటు కాదిది బొటు




నవ్వుతూ దిండుకు జేర్లగిల౽కి కూర్చున్న భవానీ నేత్రా౦లో సంతృప్తి వెల్లివిరిసింది.

"నిజమే ఇందూ ఇదివఱకె౦్పడూ నేను ఉషను ఇ౦త అందంగా శుభ్రంగా కులాసాగా వుండడం చూడ౦లేదు. నీ రాకతో ఉషకు క్రొత్త కాంతి వచ్చింది!"

"అబ్బబ్బబ్బ! ఉషకు దిష్టి తగిలేను! అట్టే చూడకు!" అంటూ ఉషకు తన పమిటి కొంగు కప్పింది ఇందిర.

ఇద్దరూ హాయిగా నవ్వేసుకు౦్నరు.

"నిజంగా చెప్తున్నాను ఇందూ కాంతి చాలా బాగైంది నువ్వొచ్చాక. నా అనారోగ్యంవల్ల పాపం నేను ద౦్న సరిగా చూచేదాన్నేకాదు. ఏదో— వేళకిన్ని పాలుపట్టి, రోజు కొక్క౦రి స్నానం చేయించి ౦స్తులు వేయ టానికే గగనమైపోయేది నాకు!"

"ఏమిటి అక్కా, ఎప్పుడ౦ అనారోగ్యం అనారోగ్యం అంటూ వాపోతావ్? ఎంతమంది రోగులు ౦౦గి సంపూర్ణారోగ్యవంతులై హాయిగా వుండడంలేదు? జబ్బులు వస్తాయి ౦తాయి. త్వరలోనే నువ్వు ౦లేచి హాయిగా తిరుగుతావ్! నేను చెప్తాను చూడు!

"నీనోటి చలువ!" నవ్వుతూ ౦ందులు మ్రింగేసింది.

"ఏమిటో అక్కా చెల్లెళ౦ వాదోపవాదాలు?" అంటూ బలరాం ప్రవేశించాడు.

ఎవరినుండీ సమాధానం రా౦పూర్వమే తిరిగి తానే అన్నాడు: "ఇది వఱకు ఇల్లు చక్కగా నిశ్శబ్దంగా ౦౦డేది. ఇప్పుడో—అసలు నా పనులేం సాగుతున్నాయని! ఓ వైపునుండి గ౦గలా నవ్వులు; అంతలో ఫంగుఫంగున లేచి గంతులు, మరోసారి పాటలు, కూనిరాగాలు! అబ్బబ్బబ్బ! ఉషకూడా అసలు నా పిలుపు విన్పించుకోవడం౦ు. ఎంచేతంటావ్ ఇందూ?" సీరియస్‌గా అడిగాడు ఇందిరని.

"ఎంచేతనా?" రణరంగంలోని కుఱకటానికి ఆయత్తమౌతూన్నట్లుగా నడ్డిన చేతులు పెట్టుకు నిలబడింది ౦౦దిర.

"లేబొరేటరీలో టెస్టుట్యూ౦లతోనూ, పిపెట్, బ్యూరెట్‌లతోనూ ఆడుకొనే ప్రొఫెసర్‌గారికి పసిపిల్ల౦తో ఆడటం రాదు గనుక: నా గంధర్వ గానాన్ని మీరు కూని రాగాలని అ౦టానికి ఎంత సాహసం! ఎప్పుడు ఏ యాసిడ్ భగ్గుమంటుందో, ఏ సిలిం౦ర్ 'ఢాం' మంటుందోని హమేషా ఒళ్ళు దగ్గఱ పెట్టుకుని వుండాల్సిన ౦కు చెవిలో మహంతీనాదం వినవచ్చినా, కళ్లెదుట అప్సరస నాట్యం ఆడవచ్చి౦ ఆస్వాదించే అదృష్టము౦డదు కదా! సైంటిస్ట్స్—పూర్ ఫెలోస్!"

త్రిప్పికొట్టే సమాధానం దొ౦౦ని బలరాం తలగోక్కున్నాడు.

భవానీ హేళనగా నవ్వింది.

"బాగా చెప్పావే ఇందూ! ఏదో నన్నాడించి నవ్వేనేమో అనుకుం౦న్నారు మీ బావగారు. ఈ మఱదలి దగ్గఱ వాగ్బంధనమేనని తెలియ౦ పాపం!"

"సరే సరే. నాకు టైమైంది. వెళ్తున్నాను!"

పరుగెత్తినట్లుగా వెళ్ళిపోయిన బలరాం వెనుక గేలిగా నవ్వారు అక్కా చెల్లెళ్లు!

## 3

భార్య ఆరోగ్యాది విషయాల వివరాలు తెల్సుకోవడానికి, నిద్రపోయే ముందు భార్య గదిలోకి వచ్చాడు బలరాం.

"ఎలా వుంది భవానీ! ఏమంటోంది డాక్టర్?" నుదుటి మీద ప్రేమగా చేయివేసి, ముంగురులు సవరిస్తూ అడిగాడు.

"రండి. కూర్చోండి."

"ఏమైనా, ఇందిర వచ్చాక నీవు చాలా మెరుగైనట్లు తోస్తోంది భవానీ! నీ మొఖంలో క్రొత్త వెలుగూ వచ్చింది; నీ కంఠం పూర్వమంత నీరసంగా ధ్వనించడం లేదు."

"నిజం. డాక్టర్‌కూడా అన్నది ఇలాగే. ఇందిర పుణ్యమా అని నేను త్వరగా కోలుకోవాలి."

"ఎంతడబ్బు యిచ్చినా విశ్వాసం లేకుండా విసిగించేశారు నౌకర్లూ, వంటమనుషులూ. ఇందిర వచ్చాక నేనూ నీవూకూడ నిశ్చింతగా వున్నాం. ఏ పూర్వజన్మ అనుబంధమో యిది!"

"నిజం."

"ఉష నౌకర్ల చేతులలో ఎప్పుడూ ఏడుస్తూనే వుండేది. ఇందిర దాన్ని కూడ త్వరగా మాలిమి చేసుకున్నది కదూ!"

"నిజమే. పాపం, స్వంత చెల్లెలిలాగా ఇంటి పనులన్నీ తనమీద వేసుకొని నాకు పనంటూ లేకుండా చేసింది. ఆరోజు కారోజు నీరసం తగ్గు తూన్నట్టే నాకూ అన్పిస్తోంది."

"ఏమిటక్కయ్యా ఇంకా నీ గదిలో లైటు వెలుగుతోంది? టైమెంతైందో తెలుసా?" చనువుతో కూడిన అధికారంతో కోప్పడుతూ వచ్చిన ఇందిర నాలుక కఱచుకుంటూ వెనక్కు తగ్గింది, "బావగారున్నారా? నేను చూచుకోలేదు." అంటూ.

"ఉంటే ఏం? పరాయిదానిలా వెళ్ళిపోతున్నావేమిటి? రా!" దంపతు లిద్దరూ ముక్తకంఠంతో పిలిచారు.

"రా ఇందూ! నీకేమిటే అభ్యంతరా లీయింట్లో?" భవానీ స్వరంలో పరిపూర్ణ ప్రేమ తొణికిసలాడగా మఱలా పిలిచింది.

ఇందిరకు వెళ్ళక తప్పలేదు.

"ఉషను నిద్రపుచ్చాను. మీ గదిలో పడుకోబెట్టాను బావగారూ!" నమ్రతగా అన్నది ఇందిర. కొన్ని సమయాలలో ఎంత చిలిపిగా వుంటుందో మరి కొన్ని వేళల అంత గంభీరంగా వుంటుందామె.

ఆమె చెప్పినదానికి సమాధానంగా, అభిమాన పూర్వకమైన చిరు నగవుతో తలపంకించాడు బలరాం.

"టైము పదిగంటలు దాటిందక్కా. అందుకని, నిన్ను పడుకోమని చెప్దామని....వచ్చాను." అన్నది మెల్లని స్వరాన తిరిగి భవానీతో.

"తెలుసులే ఇందూ! అయినా నువ్వంతగా సంజాయిషీ చెప్పుకోవాలా నాకు?" భవానీ మందలింపు మాటున ఎంతో మమత!

"దా. ఇలా కూర్చో." భవానీ పిలిచింది.

మాట్లాడకుండా, ఆ చెంతనేవున్న కుర్చీలో కూర్చుంది ఇందిర.

"పనంతా అయిపోయిందా?" మామూలు ప్రశ్నగా వేసింది భవానీ.

"ఆఁ, ఇహ నిన్ను నిద్ర బుచ్చడమే తరవాయి!" కిలకిలా నవ్వింది ఇందిర.

భవానీ నవ్వలేదు. సానుభూతితో చూచింది ఇందిరని. "నావల్ల చాలా కష్టపడుతున్నావ్ ఇందిరా నువ్వు. చక్కగా సరదాగా గడపవలసిన వేసవి సెలవులలో నీకు నా యింటి చాకిరి తలకెత్తింది."

కోపంతో దిగ్గున లేచింది ఇందిర. "నువ్వు అనునిత్యం ఇలా మాట్లాడేట్టయితే నేను వెళ్ళిపోతా నక్కయ్యా. రేపే వెళ్ళిపోతా ఇలాగైతే. ఇదే చెప్పడం నీకు."

"అబ్బ, కోపంవద్దే తల్లీ కూర్చో." చెయ్యిపట్టుకు లాగింది భవానీ "ఉన్నమాట అన్నానంతే."

"ఏం ఉన్నమాట?" కస్సుమన్నది ఇందిర. "తల్లి తండ్రీలేని నేను చిన్నప్పటిమంచీ నీతో సరిగా పెద్దమ్మా పెద నాన్నల దగ్గఱ పెరగలేదా మరి? ఆపదలలో, అవసరాలలో మనలో మనం ఒకరికొకరం గాకపోతే పైవాళ్ళెవరో ఎందుకొస్తారు?" అంటూ బలరాం వైపు తిరిగింది. "అయినా మీరు చెప్పండి బావగారూ. అక్కకి చెల్లెలు చేయడంలో ప్రత్యేకత ఏముంది?"

బలరాం నిశితంగా చూస్తూ అన్నాడు: "నీ మంచిని గురించి నీ ఎదుటే చెప్తే పొగిడినట్లవుతుంది. అయినా తప్పదు. అక్కకి—చెల్లెలేకాదు; ఎవరికెవరు ఆదుకున్నా అది విశేషమే, స్వజనులే అవసరాలకు ముఖాలు చాటువేసే ఈ రోజులలో. నాకే ఎంత బలగమున్నదో చూడరాదూ? అమ్మా-నాన్నా, అక్కా-చెల్లీ, తమ్ముళ్ళూ ఇందరున్నారు." ఒక్క క్షణం ఆగాడు. "కాని వాళ్ళకి నా సంపాదనే కాని నేను అక్కర్లేదు. పెళ్లయిన ఇన్నాళ్ళలో ఒక్కనాడూ నా సంసారాన్ని చూడటాని రాలేదు కదా, ఈనాడు నా భార్య రోగిష్టిదై పడివుంటే చూడటానికీ సహాయపడటానికీ కూడా రాలేదు. 'నా కింత డబ్బు కావాలి, ఆ వస్తువు కావాలి. ఈ వస్తువు కావాలి' అని మాత్రం వ్రాస్తారు పదేపదే." అణచుకున్నా ఆగక వెలువడిన అతడి నిట్టూర్పులో అమితమైన బాధ ద్యోతకమైంది.

"పోనీయండి. ఎందుకిప్పు డవన్నీ?" భవానీ వారించింది. "మన మేదో తనను పొగుడుతున్నామని ఇందిరకు కోపంగా వుంది!"

పరిస్థితి ఇబ్బందిగావున్న ఇందిర మాట్లాడలేదు.

"భవానీ పడుకో." వాచీ చూచుకుంటూ లేచాడు బలరాం. "పడుకోమ్మా ఇందూ." అంటూ నిష్క్రమించాడు.

భవానీ ఒంటినిండా రగ్గు కప్పి, చదివి ప్రక్కమీదనే చిందర వందరగా వదిలేసిన పుస్తకాలను తీసి సర్ది పొందికగా టీపాయ్‌మీద పెట్టి, బెడ్ లైట్ వేసింది ఇందిర.

"ఎంత ఓర్పే ఇందిరా నీకు?" ప్రేమాభిమానాలను చిందించే చూపులు చూస్తూ అన్నది భవానీ.

ఇందిర సున్నితంగా నవ్వింది. "అయినవారి విషయంలో ఓర్పు దానంతటదే వస్తుందక్కా. మరెవరికో అయితే నేను మాత్రం చేస్తానేమిటి?"

"నీకు నిద్రవస్తోందా ఇందూ?" మాట మార్చింది.

"ఇంకారాలేదు. కాస్సేపు ఏదైనా చదువుకొని పడుకుంటాను."


"నాకూ నిద్రరాదు. కొంచంసేపు ఇలా కూర్చో నా దగ్గఱ."

చాలాసేపు మౌనమే పరిపాలించింది.

"కళ్ళుమూసుకు పడుకో అక్కా. నిద్ర దానంతటదే వస్తుంది." ప్రేమగా భవానీ తల నిమురుతూ అన్నది.

"హుం." విరక్తిగా నవ్వింది భవానీ. ఏమిటో చెప్పబోయి, తిరిగి ఆ మాటను వెనక్కు తీసుకుంది.

"ఏమిటక్కా?" పరీక్షగా చూస్తూ అడిగింది.

దీపావళి శుభాకాంక్షలతో.....

# ఏషియాటిక్ ట్రేడర్స్ (రిజిష్టర్డు)

కాంగ్రెస్ ఆఫీసు రోడ్
గవర్నరు పేట
**విజయవాడ - 520 002**
ఫోన్స్: 76[illegible]65 & 77560

షౌకత్ మాన్షన్స
హిమయత్ నగర్
**హైదరాబాదు - 500 029**
ఫోన్స్: 35707 & 32604

డిస్ట్రిబ్యూటర్స్ ఫర్:

యాబట్ లేబొరేటరీస్ ఇండియా (ప్రై) లిమిటెడ్, బొంబాయి-1.

డాల్ఫిన్ లేబొరేటరీస్ (ప్రై) లిమిటెడ్, కలకత్తా-20.

ఇండియన్ షేరింగ్ లిమిటెడ్, బొంబాయి. (నికలాస్ గ్రూప్).

యం. ఐ. టి. లబొరేటరీస్
(ఐ. డి. ఎల్. కెమికల్స్ లిమిటెడ్, బెంగుళూరు వారి విభాగము)

బిడిల్ సాయర్ (ప్రై) లిమిటెడ్, బొంబాయి.

"ఏమీలేదు ఇందూ. ఈ నెలవులు రెండు నెలలూ వుంటావ్ నువ్వు: వెళ్ళిపోతావ్. ఆ తర్వాత నాకె వ దిక్కు?"

"ఆరేం మాట! ఈ రెం నెలల్లో నువ్వు బాగై, శుభ్రంగా తిరగవా?"

"ఊహూ." కల అర్థం త్రిప్పింది భవానీ. "ఏదో కాస్త లేచి అటూ యిటూ తిరగవచ్చే తే తిరు పతాను కాని....ఏడాదివరకూ మేడ మెట్లవంటివి ఎక్కటం, దిగటం, బరు లు ఎత్తటం, మోయటం—ఇటువంటివేమీ చేయకూడదు. కనీసం ఉషనికూడా ఎత్తుకోకూడదు తెలుసా! నాకు జరిగిన ఆపరేషన్ అటువంటిది!"

సావధానంగా విని జాగ్రత్తగా చూచింది ఇందిర. "విచారిస్తే ఏం ప్రయోజనం అక్కయ్యా? అన్నిటికీ ఆ భగవంతుడే వున్నాడులే. ఎవరైనా మంచి ఆయా దొరక్క పోతుందా?"

మాట్లాడలేదు భవానీ. కిటికీలోంచి కన్పిస్తున్న చంద్రుణ్ణీ తారకలను తిలకిస్తూ ఏదో ఆలోచించ సాగింది.

మోచనా వల్లరిని హఠాత్తుగా తెగగొడ్తూ అన్నది భవానీ "నీకు.... నీకు నా బాధ అర్థంకాదు ఇందూ! నా బెంగంతా మీ బావగారిని గురించి!"

"ఎందుకూ?" వింతగా చూచింది ఇందిర. "బావ శుభ్రంగా తిని తిరుగుతూ ఆరోగ్యంగా వుంటేను నీది మరీ చోద్యం!"

నిట్టూర్చింది భవానీ, "పెళ్ళి కాని పిల్లవు, నీకేం తెల్సు ఇందూ? బావ ఆరోగ్యంగా వున్నారు. నేను రోగిష్టి దాన్ని. అందుకే నా బాధ. మరొక ఏడాదివరకూ ఆయన ఓర్పుగా నా కోసం ఇలా గడపగలరంటావా?"

తృళ్ళిపడింది ఇందిర. నెమ్మదిగా అన్నది: "అటువంటి అనుమానాలకు తావిచ్చిన కొలదీ మనసు వ్యాధాభరితం కావడం మినహా ఫలితమేమిటి అక్కా? బావ చాలా మంచిమనిషి. నువ్వు అనవసరపు మనోవ్యధను త్రోసి వేస్తే తప్ప త్వరగా కోలుకోవు!"

## 4

నిద్రలోనుంచి హఠాత్తుగా మేల్కొంది ఇందిర. చుట్టూ చూచింది. చిమ్మ చీకటి. ఉష గుక్కపెట్టి బిగ్గరగా ఏడ్వటం వినవస్తూంది పై అంతస్తునుండి. దిగ్గున శయ్యనుండి లేచిన ఇందిర మళ్ళీ అంతలోనే ఆగిపోయింది.

ఒకటి, రెండు....నాలుగు....ఆరు,...ఏడు.... పదినిముషాలు గడచినా ఆ ఏడుపు అలా అంతకంతకు తారస్థాయి నందుకొంటోన్నదే కాని, బలరాం లేచి లాలించుతూన్న పైమేమీ వినరావడం లేదు.

మనసు కలవరపడిన ఇందిర లేచి ప్రక్కగదిలోకి వెళ్ళింది. నిద్ర మాత్రల సహాయంతో నిద్రపోతున్నది భవానీ, ప్రపంచాన్ని మరచి. అప్పట్లో ఆమెకు మెలకువ రావడం కల్ల.

"అక్కా!"

ఇందిర పిలుపుకు ఫలితం కన్పించలేదు.

"అక్కా!" దగ్గరగా వెళ్ళి గట్టిగా కుదిపి లేపింది.

"ఏమిటీ?" బరువైన కనురెప్పలు ఎత్తడానికి వ్యర్థప్రయత్నంచేస్తూ మగతగా అడిగింది భవానీ.

"అబ్బ! లే అక్కా!" గట్టిగా భుజాలు పట్టి కుదుపుతూ మెలకువ తీసుకురాగలిగింది ఇందిర. "చూడు, ఉష ఎంత బిగ్గరగా ఏడుస్తోందో! బావకు మెలకువ రానట్లుంది. ఏం చేయడం?"

"ఇదో పెద్ద సమస్యా? నువ్వెళ్ళి చూడరాదూ?" సగంతెలివిగా, సగం మగతగా—విసుగ్గా అనేసి అటు తిరిగి పడుకుని, వెంటనే గురక ప్రారంభించింది భవానీ.

ఏమీ పాలుపోని ఇందిర మరో రెండు నిముషాలాగి చూచింది. అంతకంతకు ఉష ఏడవలేక ఏడుస్తూన్నట్లు, గొంతు ఆరిపోయినట్లావుంది సన్నగిలుతూన్న ఏడుపు. మరి వుండబట్టలేని ఇందిర పరుగు పరుగున మేడ మీదికి వెళ్ళింది.

"బావగారూ!!" తలుపులమీద టకటకా గట్టిగా శబ్దం చేసింది.

"ఆఁ ఆఁ, తలుపు తీసేవుంది." అంటూనే బలరాం బంగారుగా లేచి లైటువేసినంతలో ఇందిర ఉషను ఎత్తుకొని సముదాయించే ప్రయత్నంలో వుంది.

పక్కమార్చి, కొద్దిగా మంచినీరు త్రాగించి జోకొట్టడంతో అంతవరకూ మెలికలుతిరిగి ఏడ్చిన ఉష ఏడుపు ఆపి పదినిముషాలలో మరల నిద్రలోకి జారుకుంది.


సిగ్గుతో, పశ్చాత్తాపంతో అరుణిమ పులుము కొన్నట్లుగా వున్నది బలరాం వదనం. చేతులు రెండూ రాసుకొంటూ అన్నాడు. "రాత్రి ప్రొద్దుపోయేవరకూ ఏదో 'థీసిస్' కరెక్ట్‌చేస్తూ వుండిపోయాను. ఇప్పుడు బాగా నిద్ర పట్టేసింది. పాప బాగా ఏడ్చిందనుకుంటాను?"

దుప్పటీ, దిండూ సరిజేసి కాంతిని పడుకో బెట్టబోతూన్న ఇందిర ఆగింది. "ఔను, చాలాసేపు జాప్యంచేశాను, మీరే లేస్తారు కదా అని. కాని, పాప మరీ గొంతు తడారిపోయేట్లు ఏడుస్తూంటే యిహ వుండబట్టలేక వచ్చేశాను." అతడిముఖంవైపు చూడకుండానే అన్నది. కొంచం ఆగి మళ్ళీ అన్నది"సరే మీరు పడుకోండి పాపం, పగలంతా అలసిపోయి, ఈ కొలదిగంటలైనా విశ్రాంతి లేకపోతే మీ ఆరోగ్యంకూడా పాడయ్యే ప్రమాదంవుంది. ఉష నా దగ్గర పడుకుంటుంది లెండి!" అంటూనే అతడి అంగీకార అనంగీకారాలకై ఎదురు చూడకుండా వెళ్ళిపోయింది, ఉషని భుజాన వేసుకుని.

"హుఁ ఇందిరా; దేవతా? తిరిగి మా యింటిని నిలబెట్టేందుకు వచ్చావమ్మా!" తృప్తిగా అనుకున్నాడు బలరాం.



దీపావళి శుభాకాంక్షలతో...



## 5

ఉషను తోటలో తిప్పుత పాలూ, బిస్కట్లూ తినిపిస్తోంది ఇందిర.

"అద్దేంటది ఆంటీ!" ముద్దు ముద్దుగా అడిగింది ఉష అప్పుడే ఉదయించిన అరుణ భాస్కరుని చ పుతూ.

"అద్దా?" కొంటెగా ఉషనే అనుకరిస్తూ రెట్టించిం ఇందిర. "అద్దీ—సూర్యుడు! సూర్యుడమ్మా!

"అంటే?"

"అంటేనా………… దుగో మరి ముందీ పాలు త్రాగేసెయ్యి. చెప్తాను."

"ముందు చెప్పు."

"కాదు. ముందు త్రాగు."

"సరేలే, తాగుతాను, …ఇప్పుడు చెప్పు మరి!"

"మరీ సూక్ష్మమంటే… …"

ఇందిర మాట పూర్తి కుండానే వెనకనుంచి బలరాం గొంతు పలికింది "సూక్ష్మమంటే పెద్ద ంట ఉషా! ఈ ప్రపంచా కంతకీ……"

"చాల్లెండి," కసిరింది ఇందిర.

"మీకు యూనివర్శిటీ స్టూడెంట్స్‌కు బోధించే ఈ పసిపాపకు వేర్పు చెప్పిందంటి. లేక త్ర అయోమయమై ంది…సూర్యుడూ దేవుడు మనందరికీ పెద్ద కీ . ఏ పేరదే" ప్రేమ ష దగ్గర సవరించింది. "ఇప్పుడర్థమైందా?"

"అయ్యో" కష్టంగా వ్వుతూ సంతోషం ంది ఉష. "దేముడికి దణ్ణం పెట్టాలికదా ఆంటీ!" అంటూ రెండు చేతులూ జోడించి సూర్యభగవానుడి దెస చూస్తూ

గర్వంగా నవ్వింది ఇ ర బలరాం దెస చూస్తూ

గుంభనమైన నవ్వు చేశారు బలరాం, ఒప్పుకోవటం ఇష్టం లేనట్లుగా, "బొమ్మరిల్లాంటి పిల్లల్ని ఎం న అమాయకమా మె పిచ్చి నా తెలివేం పనికొస్తుం ఏ ముందూ"

ఆ విసురుకు తొణక ను ఇందిర. "అమాయకం కాదు బావగారూ! మెదడు! మెదడుకు పదును ండాలి! మీ బ్రెయిన్ లివి యూనివర్శిటీ లేబొరేటరీ సరిహద్దులనూ, వాటి బైండింగ్ పుస్తకా ఎల్లలనూ దాటదు మరి!"

నవ్వేశాడు బలరాం. "ఏమిటీ? అప్పుడే లేవటం, స్నానాదికాలు అన్నీ అయిపోయాయా? ఎప డు లేచావు నిద్ర?" కొంత ఆశ్చర్యంగానే అడిగాడు.

"నాకు పెందలాడే లేవటం అలవాటే లెండి."

"అది సరే. కాని రా ఉష నిద్రపోనిచ్చిందా అని!"

"ఆఁ. ఒకటి రెండుసార్లు లేచింది కాని వెంట మళ్ళీ పాలుత్రాగి నిద్రపోయింది."

కృతజ్ఞత వెలువరించ తున్న చూపులతో అన్నాడు: "హుఁ. ఆఖరికి పాప పెంపకం కూడా పైన సుకున్నావా ఇందిరా! ఎంతైనా ఋణగ్రస్తుల మౌతున్నాం కదా నీకు!"

తన గది కిటికీవద్ద నిల డ్డ భవానీ పిలచింది! "ఏమిటి ఇందిరా, పాప పాలు త్రాగడం లేదా?"


"ఓ! లేచావా?" ఇంద రా బలరాంలు ఒకేసారి అంటూ అటు తిరిగారు.

"చూడు ఉషా! అమ్మ నిద్రలేచింది, చెప్పు మరి: 'గుడ్‌మార్నింగ్ మమ్మీ!' అను!" కిటికీ దగ్గరగా వచ్చింది ఉషను తీసుకొని.

చిలుకలాగా చెప్పింది ఉష.

నిర్మలానంద హాసం వర్తించింది భవానీ పెదవులపైన, "ఏమిటి, ప్రొద్దున్నే తోటలో తిరుగుత న్నరు? అది చాలా విసిగిస్తుందిలే ఇందిరా. ఏం అవస్థపడ్తావ్‌లే దానితో. ఆక నప్పుడు తనే త్రాగుతుంది. వచ్చేసెయ్."

### డౌటు కాదిది ఔటు




"నువ్వు మరీ అంటావ్‌లే అక్కా." చిరుకోపం ప్రదర్శించింది ఇందిర, "అయినా, పసిపాపలు విసిగించినా అందమే. చూడు! నీకెన్నిసార్లు చెప్పాను. ఇలా మాట్లాడొద్దు, వేళకు మందు త్రాగాలీ—అని? వింటున్నావా? ఓ అరగంట అవస్థపడితే పాప బ్రేక్‌ఫాస్టు పూర్తిచేసేసింది. నీకంటె [illegible] నయం కాదూ?"

"సర్లేవే, ప్రతిదానికీ పెద్ద పురాణం చదువుతావు," సుతారంగా [illegible] కుంది భవానీ "నువ్వెంత కోపగించినా నేనామాట అనకమానను. నువ్వు వచ్చాకనే ఉష బాగైంది. దాని ముఖంలో కళాకాంతులొచ్చాయి!"

"దామ్మా మనం స్నానం చేసేద్దాం." ఉషని ఎత్తుకుని, వెళ్ళిపోయింది ఇందిర. కొంతదూరం వెళ్ళి ఆగి, మళ్ళీ వెనుదిరిగి అక్కడినుంచే అన్నది, "నేను వచ్చేసరికి ముఖం కడుక్కొని సిద్ధంగా వుండాలక్కయ్యా. మందూ, పాలు ఇస్తాను నేను వచ్చి." వెళ్ళిపోయింది బాత్‌రూమ్‌లోకి.

భవానీ బలరాంలు ముఖముఖాలు చూచుకుంటూ, ఇందిరపట్ల [illegible] భావ మాధుర్యంతో మందహాస మొనరించారు.

"మనసు మంచిది. దేవుడు చల్లగా చూస్తాడు!" అన్నాడు బలరాం, స్వగతాన్ని ప్రకాశంగా.

"అందుకే నాకు అదంటే స్వంత చెల్లెలి కంటె మిన్న! చిన్నప్పటి నుంచీ అంతే. తనపై తనకంటె నాపై అభిమానం, అనురాగం [illegible] చూపుతుంది…దాని చిన్నప్పుడే తల్లీతండ్రీ గతించారు. తమ్ముడు కూడా [illegible] అభిమానం కంటె, దాని వెనకనున్న తరగని ఆస్తికోసమే చేరదీశాడేమో మా నాన్న అన్పిస్తుంది. నిజానికి ఇందిర ఆస్తి కాజేశాడేమో కాని, దానికి పీళ్ళు పీసమెత్తు పెట్టినదేమీలేదు; కేవలం పెద్ద దిక్కులుగా వ్యవహరించటం మినహా. కాని అదేమీ ఇందిర పట్టించుకోదు పాపం. వెర్రి పిల్ల!"

విని నిట్టూర్పుతూ నిష్క్రమించాడు బలరాం.

## 6

భోజనం ముగించి పైకి వెళ్ళిపోతూన్న బలరాంను మాటలతోనే ఆపింది ఇందిర, "ఇప్పుడు పైకి వెళ్ళి ఏం చేస్తారూ? నిద్రా?"

"లేదు ఇందిరా. పగలు నిద్రపోను. నా స్టూడెంట్ ఒకతను తన థీసిస్ సరిచూచి పెట్టమన్నాడు….నేను కూడా ఒక 'టెస్టు' విషయంలో కొన్ని పుస్తకాలు 'రిఫర్' చేయాలి?"

ఇందిర ఏమీ మాట్లాడలేదు.

కొన్ని క్షణాలు వేచి, అనంతరం తానే అడిగాడు? "ఏం, ఎందుకని?"

కొద్దిగా తటపటాయిస్తూ అన్నది ఇందిర! "ఒక్కమాట చెపితే ఏమీ అనుకోరు కదూ బావా?"

"అయ్యో చెప్పమ్మా! ఏమిటా సందేహం?" అతని స్వరంలో అమితాశ్చర్యం!

# తెలుగు నవలా సాహిత్యంలో

మీరు మెచ్చేవి మీకు నచ్చినవి !!

## మహారచయిత్రి-కళాప్రపూర్ణ "లత" రచనలు

| | |
|---|---|
| ఊహాగానం | 16-00 |
| అంతరంగ చిత్రం | 5-00 |
| మోహన వంశి | 6-00 |
| దీపకళిక | 5-00 |
| రాగజలధి | 5-00 |
| వారిజ | 5-00 |
| వనకిన్నెర | 4-25 |
| జీవన స్రవంతి | 5-00 |
| ఎడారి పువ్వులు | 6-00 |
| చరిత్ర శేషులు | 4-50 |
| మిగిలిందేమిటి? | 4-00 |
| నీలి నీడలు | 4-00 |
| సప్తస్వరాలు | 4-50 |
| ఉమర్ ఖయాం | 6-00 |
| ప్రేమ రాహిత్యంలో స్త్రీ | 4-50 |
| ఆది మధ్యాంతాలలో | 6-00 |
| రక్త పంకం | 4-50 |
| పథవిహీన | 5-00 |
| పిచ్చివాళ్ళ స్వర్గం | 5-50 |
| కాలం కలచిన కడపట | 5-00 |
| నీహారిక | 4-50 |
| తిరగబడిన దేవతలు | 6-00 |
| మహాయాత్ర | 5-00 |
| భగవంతుని పంచాయితి | 4-50 |

## సింగరాజు లింగమూర్తి

| | |
|---|---|
| ఆదర్శాలు-ఆంతర్యాలు | 5-00 |
| జీవనగతులు | 5-00 |
| క్షమామూర్తులు | 4-50 |

## రాజగోపాలనాయుడు

| | |
|---|---|
| దేశమా ఎక్కడికీ దారి | 5-00 |
| అంతస్థులు-అంతఃకరణలు | 5-00 |

## దమ్ము శ్రీనివాస బాబు

| | |
|---|---|
| హాపీ హోమ్ | 4-75 |

## పోల్కంపల్లి శాంతాదేవి

| | |
|---|---|
| మంచు తెర | 4-00 |

## మోచర్ల జయశ్యామల

| | |
|---|---|
| ప్రియబాంధవి | 9-00 |
| కళ్యాణి | 7-00 |
| అనుబంధాలు | 7-50 |
| మిసెస్ శారద | 5-50 |
| చీకటి చెట్టున వెన్నెల పూలు | 6-75 |
| ప్రేమాలయం | 7-00 |
| వెలుగు తీరం | 5-00 |
| అందని అదృష్టం | 5-00 |
| ఇంద్రధనస్సు | 6-00 |

## పోల్కంపల్లి రాజ్యలక్ష్మి

| | |
|---|---|
| కళ్యాణరేఖ | 8-00 |
| ప్రేమ సంగీతం | 7-00 |
| చెదిరిన మేఘాలు | 6-50 |
| ఓ పూవు రాలింది | 6-25 |
| ఆశల దీపాలు | 6-75 |
| జీవన చక్రం | 4-00 |

## శ్రీమతి అట్లూరి హజరా

| | |
|---|---|
| జీవన మలుపులు | 6-00 |
| సేల్స్ గర్ల్ | 7-00 |
| విరిసిన గులాబి | 4-75 |

## డి. కామేశ్వరి

| | |
|---|---|
| చీకటి పొద్దున వెలుగురేఖ | 9-00 |
| నయన తార | 7-25 |

## సి. కె. లక్ష్మి

| | |
|---|---|
| ఆంతర్యాలు-అవరోధాలు | 6-75 |
| కీలుబొమ్మలు | 4-50 |
| పునర్జన్మ | 4-00 |

## యామినీ సరస్వతి

| | |
|---|---|
| జాలిలేని దేవుడు | 6-50 |

## శ్రీమతి ఎ. శారద

| | |
|---|---|
| రేయి పులకించింది | 10-00 |

## పి. నీలాబాయి

| | |
|---|---|
| మలుపు తిరిగిన పూలబాట | 5-00 |

## కావిలిపాటి విజయలక్ష్మి

| | |
|---|---|
| మనసు-మనువు | 9-00 |
| లలితాదేవి | 7-50 |
| గులాబిముళ్ళు | 6-00 |
| వాగ్దానం | 7-50 |
| రాగవల్లరి | 7-00 |
| మూగవేదన | 7-00 |
| తెరల వెనుక | 4-50 |
| సంఘర్షణ | 4-00 |

## శ్రీమతి గంటి వెంకటరమణ

| | |
|---|---|
| పేయింగ్ గెస్ట్ | 7-50 |
| వెన్నెల నవ్వింది | 7-50 |
| మనుష్యులంతా ఇంతే | 7-50 |

## డాక్టర్ రాధ

| | |
|---|---|
| రంగుల బొమ్మలు | 9-00 |
| వంశవృక్షం | 10-00 |
| మేడ్ ఫర్ ఈచ్ అదర్ | 7-50 |
| వింత మనుషులు | 7-00 |

## సి. ఆనందారామం

| | |
|---|---|
| నవ్వుల ట్రాజెడి | 7-00 |
| సంపెంగ పొదలు | 5-50 |

## ఎస్. ఝాన్సీరాణి

| | |
|---|---|
| అరుణ కాంతులు | 5-50 |
| అమృతధారలు | 5-00 |
| మలయమారుతం | 5-00 |

## పోలవరపు వసంతలక్ష్మి

| | |
|---|---|
| నెరజాణ | 6-00 |

## జొన్నలగడ్డ లలితాదేవి

| | |
|---|---|
| కాంతం కథ | 7-50 |

## పి. సత్యవతి

| | |
|---|---|
| పద్మవ్యూహం | 7-75 |

## అడవికొలను పార్వతి

| | |
|---|---|
| రెండు తరాల స్త్రీలు | 6-50 |

## ఐ. వి. ఎస్. అచ్యుతవల్లి

| | |
|---|---|
| నాగావళి నవ్వింది | 6-75 |

# జయంతి పబ్లికేషన్స్

ఏలూరురోడ్డు,
విజయవాడ-2.

"మరేం లేదూ...." ఏది క్షణాలు తాత్సారం జరిపింది. "ఆదివారం కూడా....మీరు మీ ఉద్యోగ బాధ్యతలతోనే సతమత మవ్వటం...." పూర్తి చేయలేకపోయింది.

బలరాం మౌనంగా అలాగే నిరీక్షిస్తున్నాడు ఆమె సంపూర్ణాభిప్రాయ నివేదిక కొరకై.

"ఆదివారమైనా—కనీసం వారాని కొకరోజు—మీరు అక్కయ్యతో కాస్త ఎక్కువకాలం గడిపితే ..అక్క మనసుకు బాగుంటుందేమోనని...."

దిగ్భ్రాంతుడై చూచాడు బలరాం.

నిర్మలమైన ఇందిర ముఖంలో లజ్జా పశ్చాత్తాప ఛాయలు పొడ చూపాయి. "నేను బహుశః మీకు అటువంటి విషయాలు చెప్పకూడదేమో! —కానీ....అక్క త్వరగా కోలుకోవాలంటే మనం ఆమెను ఒంటరిగా వదల కూడదు. 'నేను రోగిష్టిని గనుక ఇలా గదిలో ఒంటరిగా పడుండ వలసొస్తోంది—వాళ్ళంతా హాయిగా వారి పనులలో బాగా మునిగివున్నారు' అనే చింత ఆమెలో రూపుమాసిపోయేట్టుగా మనం శక్తికొలదీ ప్రయత్నిస్తే...." అర్ధోక్తిలోనే ఆపేసింది.

"నిజమే నువ్వు సరిగానే చెప్పావు." అంటూనే బలరాం భార్య గది లోకి దారితీశాడు.

ఓ అరగంట అనంతరం ఇందిర ప్రవేశించింది. "ముగ్గురం పేక ఆడదాం రండి బావగారూ!"

"ఇందిర వున్నచోట కాలక్షేపానికి లోటులేదు." హాయిగా నిండుగా నవ్వుతూ లేచి దిండుకు ఆనుకు కూర్చుంది భవానీ.

తన నీరసాన్నీ అనారోగ్యాన్నీ మరచిపోయి హాస్యాలాడుతూ, పట్టు దలగా తామూ ఆడుతోంది భవానీ.

"ఇవ్వాళ మీకు ఎక్కువగా పనిలేదా ఏమిటి, నా గదిలోకి వచ్చారు?" కొంత ఆశ్చర్యంగానే అడిగిందీ భవానీ భర్తను.

"పనిలేకనేం కానీ....ఇం...." అతడు చెప్పబోయేది గ్రహించినట్టుగా 'వల' దని కన్నులతోనే వారించింది ఇందిర. అందుకే అతడి మాట సగంలో తడబడింది. "ఇం....ఇంతలో ...సరే, నువ్వొక్కతెవ్వూ వున్నావు కదా, కాస్సేపు నీతో మాట్లాడదామని వచ్చాను. పుస్తకాలతో విసుగెత్తి పోతోంది."

భవానీ భర్త తడబాటునూ, ఇందిర వారింపునూ పరికించనే పరికించింది. అర్థంగానట్లుగా ఇద్దరి మొఖాలూ మార్చిమార్చి చూచింది. సందేహా స్పదంగా, మరేం మాట్లాడకుండా మౌనంగా తిరిగి ఆటలో మునిగిపోయింది.

ఓ గంట ఆడారో—లేదో; ఎవరో వచ్చారన్న కబురు విని లేచి వెళ్ళి పోయాడు బలరాం.

"ఛీఛీ." విసుక్కుంది ఇందిర. "ఇంకెవళ్ళు? ఎవరో స్టూడెంట్సు అయ్యుంటారు. ఎంతసేపూ వాళ్ళ ప్రాక్టికల్సూ, వాళ్ళ థీసిస్‌లూ, వాళ్ళ అభివృద్ధిల గోలే కాని, ఇవతలి వాళ్ళని ఆదివారం నాడైనా కాస్త పెళ్ళాం బిడ్డలతో సుఖంగా గడపనిద్దామనే జ్ఞానం వుండదు. చదువుకోగానే సరా!"

"అలా ఈసడించి పారేయకు ఇందూ!" ఉడుకు మోత్తనంతో కూడిన క్రోధంతో అరుణిమ నలముకొని ఇంకా అందంతో యిమమడించిన ఇందిర వదనాన్ని ప్రేమగా చూస్తూ, మృదువుగా మందలించింది భవానీ. "నేను దశలో వున్నానని, మరి ఎప్పుడూ వచ్చే అలవాటున్న వాళ్ళు రాకుండా ఎలా మానుకుంటారు ఇందిరా? మంచమెక్కక ముందు మరి నేనుకూడా వాళ్ళందరితో సరదాగా మాట్లాడుతూ, వాళ్లిళ్ళకు వస్తూపోతూ వుండే దాన్నేగా!"

కోపంగావున్న ఇందిర మాట్లాడలేదు, పేక సర్దిపెడుతూ.

అంతలో బలరాం ప్రవేశించాడు, మరో యువకుడితో కలసి.

"చూచావా భవానీ. ఉదయ్ ఎన్నాళ్ళైక్క వచ్చాడో మనింటికి? ఇంకా మరచి పోయాడేమో ననుకొన్నాను!" ఆ నూతన యువకుని భుజం చరుస్తూ అన్నాడు బలరాం.

భవానీ నవ్వింది ఆగంతకుని దెస ఆదరంగా చూస్తూ. "ఏం ఉదయ్? కులాసానా? ఏం దారి తప్పలేదు కదా ఇవ్వాళ?"

"భలేవారే వదినా." తేలికగా నవ్వేశాడు ఉదయ్."ఏదీ, ఆ ప్రాక్టికల్సులో మునిగామంటే తేలటమే కన్పించదు. టైమే తెలియదు....భోజనానికి వేళకు రావడంలేదని అమ్మకూడా కోప్పడుతూంది."

"శ్రమపడాలి మరి! డాక్టరేట్ ఊరికే వస్తుందిటోయ్?" బలరాం అన్నాడు.

"అయ్యో కాదూ మరి? అనుభవజ్ఞులాయే మీ మాష్టారు!" సాగదీసింది భవానీ. "ఒకవేళ ఆ మధ్య వచ్చిన పెళ్ళి సంబంధం కుదిరిందేమో, పెళ్ళి హడావుడిలోపడి రావటంలేదని నేననుకున్నాను!"

"అమ్మయ్యో!" యేదో కుట్టినట్టు కెవ్వుమన్నాడు. "ఆ మధ్యవచ్చిన


TEXMO

టెక్స్మో

మోటార్, పంపు సెట్లు మోనో బ్లాక్ సెట్లు


* దీర్ఘ కాల మన్నన, దృఢనమ్మకమైనది.
* సాగుబడి నేడే దృఢపరుస్తుంది విద్యుత్ ఖర్చు చాలా తక్కువ.
* ఒక సంవత్సరానికి హామీ వుంది.

ఫోన్ నెం. 733 తయారు చేయువారు : గ్రామ్స్: టెక్స్‌మోటార్

టెక్స్మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్డు, విజయవాడ-1

హెడ్ ఆఫీస్: కోయంబత్తూరు-29

దోటు కాదిది ఓటు




పెళ్ళి సంబంధం శత్రువుకైనా సరే వద్దు భగవాన్!" అంటూ చేతులు జోడించాడు.

"అదేం?" భవానీ బలరాంలు ప త్త కంఠంతో ప్రశ్నించారు.

యేదో చెప్పబోయి, కొంచం త పటాయించి ఆగిపోయాడు ఇందిర దెస చూస్తూ, ఉదయ్.

అప్పుడు గుర్తు వచ్చినట్లుగా అ న్నాడు బలరాం! "ఓ! మా ఇందిరను నీకు పరిచయం చేయనే లేదు కదూ? నా మఱదలు! భవానీకి పినతండ్రి కూతురైనా ఆమెకూ నాకూ కూడ స్వం చెల్లెలికంటె ఎక్కువ! ఎమ్మెస్సీ పరీక్షలు వ్రాసింది. సరే, ఇప్పుడు సెల వులే కదా! వాళ్ళక్కకు సాయంగా వుందామని వచ్చింది!"

మూతి మూడు వంకర్లు త్రిప్పిం ఇందిర. "మహాగొప్పగా చెప్పే స్తున్నారు. వాళ్ళక్కకు సాయమట, సా యం! అక్కకేం, హాయిగా మంచ మెక్కి పడుకుంటుంది. నేను సాయప న్నదల్లా మీకే! పగలు మీ అమూల్యమైన స్టడీస్‌నూ, రాత్రిళ్ళు మీ చక్కటి నిద్రనూ ఉష ఏడ్చి పాడుజేయకుండా చూడటం, నక నకలాడే మీ కడుపు కాస్త రుచిగా వండి నింపటం, మీ భార్యకు వేళా పాళా మందులూ మ కులూ ఈయటం........"

బలరాం నవ్వేశాడు, "ఇందిర కాదు సత్యభామవు కదు తల్లీ నువ్వు!" అంటూ దణ్ణం పెట్టాడు.

"మరి లేకపోతే, మీరు........"

"అబ్బ చాల్లేవే!" ఇందిరను మధ్యలోనే వారించింది భవాని, "ప్రతి దానికీ దండకం చదివి హడల గొట్టేస న్నావ్ మీ బావగార్ని! ఎలాగైనా నువ్వు వచ్చి మనిషి మనిషికీ కంట్రోల్ ఎక్కువ పెట్టేశావ్ తల్లీ!..."

"నిజమే నండోయ్ ఇందిరగారూ!" ఉదయ్ కల్పించుకున్నాడు. "అసలే సైంటిస్టులకు ప్రపంచ జ్ఞానం వగైరాలు కొంచం తక్కువ. ఇక మీ రిలా భయపెట్టేస్తే మా బలరాంగారు పూర్తిగా ఇంటిని విసర్జించి లేబొరేటరీకే అంకితమై పోయే ప్రమాదమున్నది!"

"అన్నట్టు ఆ సంగతి పూర్తిగా చెప్పు ఉదయ్. పెళ్ళి చూపులకు వెళ్ళావా నువ్వు?"

"వెళ్ళానండీ బాబూ వెళ్ళాను. ఒడలు వంచి మరీ తీసుకెళ్ళింది మా అమ్మ. యాభై వేలు కట్నమిస్తారట! ఓ పాతికవేలు నగలుపెడ్తారట! అంటే ఆ డబ్బు కాశపడి చేసుకుంటాననే మో!"

"పాతికవేల నగలే!" ఆశ్చర్యం వెలిబుచ్చాడు బలరాం.

"ఆఁ...." సీరియస్‌గా అన్నాడు ఉదయ్. "బహుశః ఆ బొగ్గురంగు శరీరం కన్పించకుండా ఏకంగా ఓ బంగారపు తొడుగు తొడిగేస్తారనుకుంటాను!"

ఒక్కసారిగా శ్రోతల నవ్వులు మిన్నంటాయి.

"నేను అమాంతం పారిపోయి వచ్చేశాను. రాత్రుళ్ళు నిద్దట్లో అప్పుడప్పుడు ఉలికి పడ్తున్నాను. ఇంకా పూర్తిగా మరచిపోని కారణాన." ఉదయ్ ముగించాడు తన కథనాన్ని.

"అబ్బ. చాలించుదూ హాస్యాలు!" చనవుతో కూడిన మందలింపుతో అన్నది భవానీ. "అయినా నీకే బోలెడుండగా, ఇంకా కట్నాలెందుకులే! పిల్ల చక్కగావుంటే చాలదూ?"

"నాగోల కూడా అదే నండీ బాబూ? కాని ఈ ముసలమ్మలున్నారు చూశారూ! కోడళ్ళ అందచందాలక్కర్లేదు వాళ్ళకి. బాగా కట్న కానుకలుంటే అడవి ఎనుమునైనా సరే కోడలిగా అంగీకరించగలరు!"

క్రొత్త మనిషన్న సంకోచాన్ని కూడా విస్మరించి ఇందిర పకపకా నవ్వేసింది, "కరెక్ట్, కరెక్ట్!" అంటూ.

ఒక్కక్షణం తెల్లబోయి చూచాడు ఉదయ్. అంతలోనే సర్దుకొని, "సరే, మరి నేను వస్తాను మాష్టారూ, వచ్చే ఆదివారం పిక్నిక్‌కు మీరు రావడం ఖాయంకదూ?" అనడిగాడు బలరాంను.

"ఏమిటదీ?" ఆరాతీసింది భవానీ.

వివరించాడు ఉదయ్ "వచ్చే ఆదివారం మా సైన్స్ అసోసియేషన్ వాళ్ళందరం ఈ వూరవతల తోటల్లోకి పిక్నిక్ ఏర్పాటు చేసుకున్నాం. మిమ్మల్ని కూడా ఆహ్వానిస్తున్నాం!" నాటక ఫక్కీలో చేతులు త్రిప్పాడు.

"వెళ్ళమంటావా భవానీ?" బలరాం ప్రశ్నించాడు భార్యను.

అంతలో ఇందిర తక్కున అనేసింది! "అదేం అడగడం బావగారూ? అక్కయ్య వెళ్ళ మనక ఇంకే మంటుందీ? కాని, ఆవిడని వదిలేసి మనం ఎలాగ వెళ్ళగలం?"

తానే అతి చొరవగా ఉదయ్‌తో కూడా చెప్పేసింది. "పిక్నిక్ అంటే రోజంతా అయిపోతుంది కదా! పాపం, అక్కయ్య ఒక్కతే దిగులుగా గడుపుతుంది. అంచేత మేం రాలేమండీ! ఆదివారమేగా బావగారు కాస్త యింట్లోవుండి అక్కయ్యతో హాయిగా మాట్లాడేది!"

"సరే, ఆలోచించుకోండి." ఉదయ్ వెళ్ళిపోయాడు.

భవానీ బలరాంలు ముఖ ముఖాలు చూచుకున్నారు.

"మీ బావగారి మీద మంచి అధికారమే సంపాదించావులే." నిర్మలంగా నవ్వింది భవానీ. "కాని నాకేం దిగులులేదు. వెళ్ళండి ఇందిరా, నువ్వూ మీ బావగారూ!"

"చాల్లే అక్కా! మేం వెళ్ళదల్చుకోలేదు. అంతే. నిన్నెవరూ సలహా అడగలేదు!"

"ఛ....మరీ గయ్యాళి గంపవై పోతున్నావ్."

"పోన్లే, కొన్ని కొన్ని సమయాలలో అదీ ఉపయోగకరమే."

బలరాం మౌనంగా వుండిపోయాడు.

ఆ రాత్రి పడుకోబోయేముందు బలరాం తన గదిలోకి వచ్చినప్పుడు భవానీ అన్నది. "ఇంతకూ ఉదయ్‌కు ఎటువంటి పిల్ల కావాలట? చదువుకున్న అమ్మాయినే చేసుకుంటా డనుకుంటాను!"

"ఏమో మరి?" సాలోచనగా అన్నాడు బలరాం.

"ఏం, ఎందుకలా అడిగావ్?" మళ్ళీ ప్రశ్నించాడు.

యోచనా జలధిలో మునిగిపోయిన భవానీ వెంటనే మాట్లాడలేదు.

చిన్నగా నవ్వుతూ తానే అన్నాడు బలరాం!

"నీ మనస్సులో ఏముందో నాకు తెలుసులే, ఇందిర గురించేగా నువ్వడుగు తూన్నది?"

"ఔ" నన్నట్లుగా తలపంకించింది భవానీ.

"ఇందిర అందం, చదువు, చలాకీతనం అతడికి నచ్చుతాయేమోనని."

"అతనికి నచ్చితే ఏం లాభం: వాళ్ళమ్మగారు...."

"ఆ!" తేలిగ్గా తీసేసింది భవానీ, "వాళ్ళమ్మ అడిగే కట్నం గురించేగా మీ రవేది. ఇందిర ఆస్తి ఎప్పుడైనా యిచ్చి పెళ్ళిచేయడా మా నాన్న?"

"ఏమో. మీనాన్న గురించి నీకే బాగా తెలియాలి!"

"చాల్లెండి మీ వెటకారాలు! నాన్న యివ్వకపోతే, చెప్పి ఒప్పించి యిప్పించడానికి నేను లేనూ?"

"అయితే మంచిదే!"

భార్యతో సంభాషణ ముగించి పోతూ పోతూ గుమ్మం బయట ఇందిర తారట్లాడుతూండటం గమనించాడు బలరాం. తమ సంభాషణ అంతా విన్నట్లుగా ఆమె ముఖ కవళికలు చెప్పక చెప్తున్నాయి. ఆ వదనంలోని లజ్జారుణిత రేఖలు ఆమె అంతరంగ ఆమోద ముద్రను స్పష్టీకరించడం గ్రహించ గలిగిన బలరాం తృప్తిగా నిశ్వసించాడు.

# 7

"అభినందనలు: అభినందనలు! అందుకోండి అభినందన పరంపర!" గాలి దుమారంలా ప్రవేశించాడు ఉదయ్.

"థాంక్స్! రండి," సుస్మితంగా నవ్వుతూ ఆహ్వానించింది ఇందిర. "అక్కా బావా తోటలో కూర్చున్నారు. వెళ్దాం రండి."

"ఆ. అలాగే వెళ్దాం. అయితే ఫస్టున పాసయ్యారు కదా? మాకేమైనా పార్టీవుందా" నడుస్తూనే అడిగాడు.

"తప్పకుండా!" అదే చిరునవ్వుతో సమాధాన మిచ్చింది. "కాదంటే వింటూ ఊరుకుంటారా?"

"వట్టిది ఎందు కూరుకుంటాను? పార్టీ ప్లస్ పిక్నిక్! రెండూకావాలి!" మాట్లాడు కొంటూనే భవానీ బలరాంలు కూర్చున్న తావుకు వచ్చారు.

ఇద్దరూ చిరునగవుతో ఆహ్వానించారు.

"పార్టీలా పిక్నిక్‌లూ అంటూ తప్పేవి కాదు కాని, ఇటు తర్వాత ఇందిర ఏం చేయటమా అని ఆలోచిస్తున్నాను." అన్నాడు బలరాం.

"ఇంకా ఆలోచనేమిటి? ఇంత చక్కగా క్లాసు తెచ్చుకున్నవారు తప్పకుండా డాక్టరేట్ చేయాలి కదే?" అన్నాడు ఉదయ్.

"ఆ, ఎందుకవన్నీ?" భవానీ అందుకొంది. "చదువుకు అంతం ఎక్కడుందికానీ, ఇహ ఇందిర పెళ్ళి చేసుకుని చక్కగా కాపురం చేసుకొంటే బాగుంటుం దనుకుంటున్నాను. ఇవ్వాళ నాన్నగారికి కూడా ఉత్తరంలో అదే వ్రాయబోతున్నాను."

నవ్వుతూ వికసించివున్న ఉదయ్ ముఖం ఒక్కసారిగా గంభీర ముద్ర దాల్చింది.

"నేను కాఫీ చేసుకొస్తాను." అంటూ ఇందిర లోపలికి పోయింది.

"ఎవరైనా కుదిరిన వరుడు వుంటే చేసేయడం మంచిదే!" అన్నాడు ఉదయ్ చాలా నేవలికి.

నిగ్గరగా నవ్వాడు బలరాం. "కుదిర్చి వుంచుకోవడం కూడానా ఈ రోజుల్లో? కుదిరే కుదరకుండానే చేసేయటమే, ఎవరు తన్నుకు పోతారో నని."

'అయితే ఎవరూ లేరు నా!' అన్నట్లున్న తేలిక నిశ్వాసం బయల్వెడలింది ఉదయ్ నుండి.

"మంచి వరుడి కోసం చూస్తూ ఇన్నాళ్ళాగ వలసి వచ్చింది ఉదయ్!" మంద్రస్థాయిలో వ్యవహార ధోరణిలో మాట్లాడసాగింది భవానీ. "ఇందిర వంటి పిల్ల దొరకడం, నిజంగా ఆ కాబోయే భర్త అదృష్టం."

"ఎంతభిమానం చెల్లెలంటే!" కొంటెతనం చిందులు వేసింది ఉదయ్ కనుదోయిలో, "ఈ సుగుణ రాశికి తగిన వరుడూ—అంటే ఎలా వుండాలేమిటి మీ దృష్టిలో? అహ. ఊరికే కుతూహలం!" కవ్వించినట్లుగా మాట్లాడాడు.

బలరాం తడబడ్డాడు. "ఏమని చెప్తాం? ఏమని చెప్పగలం?........ అటూ యిటూ తేల్చి చెప్పలేని సున్నిత విషయాలివీ........" అంటూ బుర్ర గోక్కున్నాడు.

భవానీ మాత్రం తొణకలేదు. పెద్ద వ్యవహర్తవలె సందర్భోచితమైన తెలివితో కొంచెం హాస్యం మిళాయించి తేలికగా అనేసింది. "ఏముందీ? ఏ నీబోటి వాడో? కాస్త ఆ తల్లీ తండ్రిలేని పిల్లని ప్రేమగా చూచుకొనే మంచి వాడైతే...."

ఆపైన సంభాషణ సాగలేదు.

ఆ రాత్రి పడుకోబోయే ముందు తనకు మందు ఈయ వచ్చిన ఇందిరను దగ్గర కూర్చో బెట్టుకుంటూ అడిగింది భవానీ, "చూడు ఇందిరా, నిజం చెప్పాలి. నీకు ఇంకా చదువుకోవాలని వుందా, పెళ్ళి చేసుకోవాలని వుందా?"

ఇందిరనుంచి సమాధానం రాలేదు. కెంపువర్ణం దాల్చిందామె ముఖం.

"ఓసి సిగ్గుల పెళ్ళికూతురా!" చనవుగా ఆమె చుబుకాన్ని పట్టి ఎత్తి కళ్ళలోకి చూసింది భవానీ, "నా దగ్గరకూడా సిగ్గు? అర్థం లేకపోతే సరి! సూటిగా చెప్పు. ఉదయ్ అంటే ఇష్టమేనా నీకు?"

"అబ్బ, పోదూ, వుండు. నాకు పనుందింకా వంటింట్లో." చెయ్యి వదిలించుకు పారిపోయింది.



దీపావళి శుభాకాంక్షలతో

# విజయ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

టెలిఫోన్స్: 75561
75722

టెలిగ్రాం: 'SPINMIL'

రిజిష్టర్డు ఆఫీస్:

'శ్రీనివాస్', కోవెలమూడివారి వీధి,

పోస్ట్ బాక్స్ నెం. 378, సూర్యారావు పేట, విజయవాడ-520 002

ఫ్యాక్టరీ:

గంగూరు (పోస్ట్)

విజయవాడ తాలూకా, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

టెలిఫోన్స్: 83-31, 83-43, 83-47

నాణ్యమైన నూలుదారం తయారీదార్లు

40, 60, 80 మరియు 100 నంబర్లు

"ఊఁ....పోపో, నీ కళ్లో కులుకే చెప్తోందిలే నా ప్రశ్నకు సమాధానం!" అంటూ వెనుకనుంచి భవాని విసరిన విసుర్లు ఇందిర వినకపోలేదు.

## 8

హఠాత్తుగా ఉత్తరం పత్రం లేకుండా ఊడిపడ్డ ఆడబిడ్డనూ, ఆమె సంతానాన్ని చూచి విస్మయంతో కొద్ది క్షణాలు మాట్లాడలేకపోయింది భవానీ.

"ఏవమ్మోయ్ అట్లా చూస్తున్నావ్, ఆడబిడ్డ వచ్చింది, ఇక్కడ తిష్ఠ వేస్తుందని భయపడుతున్నావా? ఏం కాదులే. ఇక్కడుండం. వెళ్ళిపోతాం. యేదో ఊళ్ళోకొచ్చి తమ్ముడింటికి రాకుండా ఎట్లా వెళ్ళేదీ? అందుకనొచ్చాను. ఇదుగో—మా సూర్యం గాడికి ఈ ఊళ్లో కాలేజీల్లో వచ్చిందిలే సీటు. వాడూ నేమా యిద్దరం యిలావస్తే ఇహ ఆడపిల్ల—ఇదొక్కతీ అక్కడెలా వుంటుంది? అందుకని నిర్మలని కూడా వెంటబెట్టుకొచ్చాను." ప్రవాహంలాగ మాట్లాడేసింది చిట్టెమ్మ.

ఆ వాగ్ధాటి ఆ చివరి గదిలోవున్న ఉషకి నిద్రాభంగమూ, వెనుక వంట గదిలోవున్న ఇందిరకు గాభరా కలిగించగా, ఆ యిరువురూ కూడా అక్కడికి చేరుకోవటం జరిగింది. అప్పటికి.కాస్త నిభాయించుకున్న భవానీ ప్రకాశంగా అన్నది "అదేమిటి వదినా వస్తానే అలా మాట్లాడ్తారు? బంధువులంటూ రావడం ఎవరికైనా ఆనందదాయకమే కదా!"

"ఏమోలేమ్మా. అయితే, ఈ అమ్మాయెవరూ?" ఇందిరని గ్రుచ్చి గ్రుచ్చి చూస్తూ అడిగింది చిట్టెమ్మ.

"మా చెల్లెలు!"

"నీకు చెల్లెళ్ళెవరూ వున్నట్టు నాకు తెలియదే! ఇప్పుడెలా పుట్టుకొచ్చిందమ్మా?"

"అదేలెండి, మా చిన్నాన్నగారమ్మాయి. మా యింట్లోనే పెరిగింది."

"అలా చెప్పు. ఇక్కడెందుకుందీ?"

ఈ ప్రశ్న పరంపర విసుగెత్తించినా ఓర్పుగానే మాట్లాడింది భవానీ. "ఏముందీ? నేనీ మంచమెక్కినప్పటి దగ్గర్నుంచీ ఇల్లు దిక్కు లేకుండానే వుంది. ఆయాలూ, వంట మనుషులతో కొన్నాళ్ళు గడచింది. వాళ్ళ నానా తిప్పలూ పెట్టి పోయారు. 'ఇహ ఎలారా భగవంతుడా?' అనుకుంటూన్న సమయంలో ఇందిర దేవతలావచ్చి తనకు తానే ఆదుకున్నది."

చిట్టెమ్మ ముఖమూ వగైరా మూడు వంకర్లు త్రిప్పింది.

"వేపవి సెలవులయ్యా తుర్రుమనదూ? అయినా కుర్ర పిల్ల ఇల్లేం దిద్దుతుందిలే! ఇహ నేనొచ్చాగా? నీకూ తమ్ముడికీ నామీద మాత్రం అభిమానమే వుంటే, ఏం నన్నెందుకు తీసురాలేదు? అక్కరలో కాకుంటే ఇంకెందుకు బంధువులు?"

లేని ఆప్యాయతను తెచ్చుకుని మాట్లాడుతూనే భవాని మౌనం వహించింది.

ఇబ్బందిగా వున్న ఇందిర కాఫీ తెచ్చే మిషతో కదిలింది. సాయంకాలం బలరాం యింటికి వచ్చిన అనంతరం, తిరిగి అదే ప్రస్తావన తెచ్చింది చిట్టెమ్మ.


ఆమె స్వభావం బాగా తెలిసిన బలరాం ఎక్కువ ఆపేక్షలూ, అనురాగాలూ ఏమీ ప్రదర్శించలేదు.

ముక్తసరిగా కుశల మడిగాడు; వచ్చిన పనేమిటో కనుక్కున్నాడు. అంతే.

ఉడికిపోయింది చిట్టెమ్మ ఉగ్ర స్వభావం.

"ఏరా బాబూ? కొంచెం పెదవి కదిపి మాట్లాడితే అరిగిపోతానన్నట్లు అలా తూచి తూచి మాట్లాడుతున్నావ్? మేము రావటం ఇష్టం లేదా ఏం?" నిలదీసినట్లే అడిగింది.

దౌటు కాదిది బొటు




పొడిగా నవ్వాడు బలరాం.

"మీ రాకపోకలు నన్నెలా మారుస్తాయక్కా? నా పనితో, నీ మరదలి అనారోగ్యంతో నేను ఆనాటికానాడు నవ్వటం, మాట్లాడటం మరచిపోతున్నాను."

ఈ విసురుకు తగిన సమాధానం దొరకని చిట్టెమ్మ తాత్కాలికంగా తగ్గడం మంచి దనుకుంది.

"సరేలే, నేనేమీ ఎక్కువ రోజులువుండి నిన్ను విసిగించను. ఇదిగో—సూర్యంగాణ్ణి కాలేజీలో జేర్పించాక—హాస్టల్లోనో ఎక్కడోనో ఏదో ఏర్పాటు చేసి వెళ్లిపోతాను?"

అలా మాట్లాడిన చిట్టెమ్మ నెల్లాళ్ళ తర్వాత కూడా పీఠం కదలలేదు. అందరికీ లోపలవున్నా పైకెవరూ అడగలేక పోయారు. ఈలోగా యింట చాలా మార్పులు జరిగాయి. ముఖ్యంగా ప్రశాంతత కొరవడింది. అవసరార్థం వచ్చినామె అధికారంగా ఇల్లంతా ఏలసాగింది.

ఇన్నాళ్ళుగా ఉషకూ, భవానీకీ అతి ఆప్యాయంగా సేవజేస్తూ వచ్చిన ఇందిరకు, చిట్టెమ్మకూ ఆమె సంతానానికకూడా అన్నీ అమర్చాలంటే కష్టతరంగా వున్నది. అదీకాక, సవ్య జీవనానికీ, సరళతకూ చాలా దూరంగా వుండే చిట్టెమ్మ సూటిపోటి మాటలూ అనవసర ఆర్భాటాలూ భరించడం సామాన్యుల తరంకాదు. నిర్మల, సూర్యం కూడ ఆ తల్లికి తగిన సంతానం.

## 9

"అయ్యో! ఉషకు పాలు పట్టడం అలాగేనా? పసిపిల్లను చూడాల్సిన తీరు అదేనా?....భవానీ తినే కూరలు అలాగ కాదు వండేది. అంతా పథ్యంగా పెట్టాలి. నేను వండుతానులే."

ఈ విధంగా వెదకి వెదకి లేనిపోని తప్పులను సృష్టించి, ఇందిరను సాధించి మొత్తంమీద వంట గది నాక్రమించింది చిట్టెమ్మ.

లోలోన బాధ జెందడం మినహా నోరు మెదపలేదు ఇందిర.

"ఏమిటి ఇందూ, మరీ అలా 'మూడీ'గా తిరుగుతున్నావ్?" అని భవాని ఒకటి రెండుసార్లు అడిగినా ఇందిర నవ్వేసి ఊరుకుంది.

"నాకు తెలుసు." సాదరంగా చూస్తూ అన్నది భవానీ, "వదిన గారి దురుసుతనం నీమీదకూడ ప్రయోగిస్తూన్న దనుకుంటాను. ఏం చేస్తాం? ఆవిడ వెళ్ళేవరకూ నీకూ నాకూ తప్పదు మరి! భర్త ఎంత మంచి వారైనా ఒక్కొక్కడపుడు కొందరు స్త్రీలకు ఈ బాధ తప్పదు ఇంధిరా! పెండ్లయితే కానీ యిలాంటివి నీ కర్థంకాదు....అయినా ఉదయ్‌కు అక్క చెల్లెండ్లు లేరు గనుక నీకీ బాధ వుండదులే." అన్నది విషయాన్ని నవ్వులతో ఎగరగొడుతూ.

"ఛ. నువ్వంతగా చెప్పాలా అక్కా నాకు? అయినా ఈవిడ ఒక్కతెను చూచి మనం సర్వప్రామాణికంగా నిర్ణయించడమేమిటి?"

కొంచంసేపు ఆగి మరలా మెల్లని స్వరాన అన్నది.

"ఎవ్వరూ లేనిదానను—పుట్టినింటనైనా నలుగురు బలగం వుండాలి; వారందరి ఆదరాభిమానాలూ పొంది సందడిగా సంబరంగా తిరగాలని వుంది అక్కా."

ఆశ్చరంగా చూచింది భవాని.

"నీ విశాల భావానికి నిజంగా జోహార్లు ఇందిరా. నీ భర్తా అత్తవారూ సుఖపడతారు నీవల్ల—అదృష్టవంతులు!"

"హల్లో!"

"ఓ! ఉదయ్. మాటల్లోనే వచ్చావ్. రా." సాదరంగా ఆహ్వానించింది.

"ఏం, రావటం లేదేం?" మరలా అడిగింది భవాని.

"ఎందుకు రావాలి?" ఎదురు ప్రశ్నతో ఇందిర దెస ఏదో నేరారోపణతో చూచాడు.

ఇందిర ముఖం అరుణరాగ రంజితమైంది.

భవాని ఆశ్చర్యంగా చూచింది.

"అరె! మీ ఇద్దరికీ సరిగా పరిచయ స్నేహాలేలేవు పోట్లాడుకోవడం కూడా ఎప్పుడు జరిగిందబ్బా?"

"పరీక్షలు పాసైన వాళ్ళు పార్టీ ఇవ్వాలి, సినిమా చూపాలి అని తెలియకపోయినా ఏదో ఈ దీనుడు నోరు విడిచి అడిగాడు కదా అని అయినా ఇవ్వచ్చు కదా?"

"ఓస్. ఇంతే కదా?" నవ్వేసింది. "అలాగే వెళ్ళండి, వెళ్ళు ఇందూ, నీకూ ఇంటి పనులతో విసిగెత్తి 'డల్'గా వుంటున్నావు. మార్పుగా వుంటుంది."

ఇందిర వైపు సమాధానం కోరుతూన్నట్లు చూశారు ఇద్దరూ.

"తప్పకుండా. కానీ, నువ్వు మరి కొంత కోలుకున్నాక," స్థిరంగా అన్నది.

"ఫర్వాలేదు. ఒక్క రోజు కు...." భవాని నచ్చజెప్ప ప్రయత్నించింది.

"ఆ ఒక్కరోజు మాత్రం నీకు సదుపాయమూ జరుగదు. ఉషను సముదాయించే వారూ వుండరు. నీకు బాగైనాకనే నేను...."

"అయితే, మీ అక్కగారు ఆరోగ్యవతి అయ్యేవరకూ మీ వూరు కూడ వెళ్ళరా?" కవ్వించాడు ఉదయ్.

"వెళ్ళను."

"నిజం?" భవాని, ఉదయ్ లు ఒకేసారి అడిగారు.

"ఔను. అక్క బాగా కోలుకుంటూన్నది. డాక్టర్ కూడా అన్నది. నేను వెళ్ళిపోతే మరలా నౌకర్లూ ఉషా అందరూ విసిగిస్తారు; ఆరోగ్యం తిరిగి మొదటికే వస్తుంది. అంచేత అక్కను వదలి పోదలచుకోలేదు."

భవాని కృతజ్ఞతతో చూచింది.

ఉదయ్ మెచ్చుకోలుగా చూచాడు.

సంభాషణ యింకా సాగేదే కానీ, చిట్టెమ్మ ప్రవేశంతో ఆగిపోయింది.

"ఎవరమ్మా వచ్చారు మరలా?" అంటూవచ్చిన చిట్టెమ్మ ఉదయ్‌ను చూచి స్థాణువే అయిపోయింది.

ఉదయ్ పరిస్థితికూడ తక్కువగా ఏమీలేదు.

చిట్టెమ్మ వెనుకనే వచ్చిన నిర్మలను చూచి ఉదయ్ మరింత గాభరా పడ్డాడు.

"నేను.... నేను మరలా ఎప్పుడైనా వస్తాను లెండి." అని త్వరత్వరగా నడచి పోయాడు.

భవానీ ఇందిరను విస్మయంగా చూస్తూండగా,

"ఈ గర్వపోతు నీ స్నేహితుడా, లేక బలరాం స్నేహితుడా?" స్వరంలో, కనులలో, ముఖకవళికలలో అయిష్టమంతా కురిపించుతూ అడిగింది చిట్టెమ్మ భవానీని.

"మీ తమ్ముడికి...."

"ఏదో కాస్త ఎర్రగా బుర్రగా వుండి నాల్గు ఇంగిలీసు ముక్కలు ఒంట బట్టగానే కళ్ళు పైకెక్కుతున్నాయి ఈ రోజుల్లో ఒక్కొక్కడికీ. దిక్కుమాలిన గర్వమూ అని."

తలా తోకా లేని ఈ నిందలూ నేరారోపణలూ ఏమిటో అర్థం కాక అయోమయంగా చూచారు అక్కచెల్లెళ్ళు.

"ఆ మధ్య పెళ్ళి చూపులకువచ్చి నిర్మల నచ్చలేదని ఖండితంగా చెప్పేశాడు. ఏం కన్ను వంకరా, కాలు వంకరా నా కూతురికి? చదువుకున్న టక్కులులేవు మరి నిర్మలకు. సంసార పక్షపు పిల్ల.... ఆ పెళ్ళి చూపులకే రెండొందలు ఖర్చయ్యాయి."

ఉదయ్ లోగడ పెండ్లి చూపులూ వగైరా గురించి చెప్పిన కథనమూ చేసినవ్యాఖ్యానాలూ మనసున మెదలగా,ఇందిర నవ్వుకుంటూ నిష్క్రమించింది.

అయితే, ఆ సంగతి చిట్టెమ్మ గమనించనే గమనించింది. అగ్నికి ఆజ్యం తోడైంది.

'నా మనసు మండిపోతూంటే ఈ కుర్రది నవ్వుతుందా? ఆఁ!'

గాండ్రించింది ఆమె అంతరంగం.

భవానీనుండి ఉదయ్ గురించిన వివరాలూ, బలరాంతో అతడికిగల దోస్తీ అన్నీ వివరంగా సేకరించింది.

"నీ స్నేహితుడేనటగా, నువ్వేలాగైనా ఒప్పించరా తమ్ముడూ," అన్నది ఆ రాత్రి బలరాం భోజనం చేస్తూండగా.

"బలవంతాలతో—మొగమాటాలతో జరిగిన పెండ్లిండ్లు బాగుండవ్ అక్కా! కానీయ్—నిర్మలకు మరోవరుడే దొరకక్కపోతాడా?"

చిట్టెమ్మ ఆవేశాన్ని అణగద్రొక్కి, కొని తెచ్చుకున్న శాంతంతో మాట్లాడింది.

"చదువూ సంధ్యా, ఇల్లూ, ఆస్తీ, అందం అన్నీ వున్నవాడనీ నాకు పట్టుదలగా వుంది. కట్నం బాగానే యిస్తాంగా?"

విసుగ్గా చూచాడు బలరాం.

"ఒక్కొక్కడు ఒక్కో కారణంతో పెండ్లి చేసుకుంటాడు. కొందరు పిల్ల కట్నకానుకలతో దర్జాగా బ్రతకటానికి; ఇంకొందరు అత్తవారి అండలో హోదా, బ్రతుకు తెరువూ పొందటానికి. కానీ కొందరికి పిల్ల అందచందాలూ చదువు సంధ్యలే ముఖ్యం మరి. ఉదయ్ బాగా చదువుకున్న అమ్మాయికోసం చూస్తున్నాడు."

సందర్భానుసారంగా అతడు మాట్లాడినప్పటికీ, విపరీతార్థాలు తీసే చిట్టెమ్మకు అతడుకూడా నిర్మల కురూపాన్నీ నిరక్షరాస్యతనూ విమర్శిస్తున్నాడనే అనుమానం కలిగింది.

అగ్నిహోత్రంలో మరిన్ని సమిధలు జేరాయి.

'అయితే, ఇందిరతో ఉదయ్ నవ్వుతూ మాట్లాడటం చూచాను. దాన్ని ఇష్టపడుతున్నాడన్నమాట?'

అప్రియమైన అనుమానం అసూయను అభివృద్ధి చేసింది; ఆగ్రహాన్ని ఇనుమడింపజేసింది.

ఫలితంగా గిన్నెలూ, పళ్ళేలూ దబదబమనడం భరించలేని బలరాం మౌనంగా చేయి కడుక్కు వెళ్ళిపోయాడు భోజనం అసంపూర్తిగా వదలి.

## 10

అంతా ఆదమరచి నిదురిస్తూన్న అపరాత్రి వేళ.

కాలింగ్‌బెల్ వివరీతంగా మ్రోగుతూన్నది. నిద్రా భంగమైన ఇందిర విసుగ్గాలేచి వెళ్లింది. సూర్యం రెండో ఆట సినిమాచూచి వచ్చాడు.

ఉష నిద్రమేల్కొని ఏడ్వసాగింది;

"ఎవరూ ఇందూ?"

భవానీ అడుగుతోంది తన గదిలోనుండి. మేడమీద బలరాం గదిలో కూడా లైటు వెలిగింది.

మొత్తంమీద అందరికీ నిద్రా భంగమైంది.

చిట్టెమ్మా నిర్మలా మాత్రం నిర్మలంగా నిద్రపోతున్నారు.

"ఈ మధ్య అక్కకు నిద్ర మాత్ర లేకుండా నిద్రవస్తోంది. సూర్యం, ఇలా మధ్యలో డిస్టర్బ్ అయితే అమెకు మరలా నిద్రరాదు. మేటనీలు చూడు చూడాలంటే. రాత్రి తొమ్మిది తర్వాత ఇల్లు నిశ్శబ్దంగా వుండాలి," అన్నది ఇందిర అతడికి భోజనం అమర్చుతూ.

"నువ్వేం చెప్పక్కర్లేదు. నా మామ ఇల్లు నా యిష్టం:"

తెల్లబోతూ తలెత్తిన ఇందిర గుమ్మం ప్రొదవున నిలబడిన బలరాంను గమనించింది.

"నువ్వు వెళ్ళి ఉషను సమదాయించు ఇందూ."

ఇందిర వెళ్ళిపోయింది.

సూర్యం గతుక్కుమన్నా, పైకి మేకపోతు గాంభీర్యం నటించుతూ టేబిల్ వద్ద కూర్చున్నాడు.

బలరాం సూర్యం మొఖం చూడనుకూడా చూడలేదు. ఎదుటి గదిలోనే గురకతీస్తూ నిద్రపోతూన్న చిట్టెమ్మను బలవంతంగా మేల్కొలిపాడు.

"సూర్యం వచ్చాడు. అన్నంపెట్టు," అని చెప్పేసి వెళ్ళిపోయాడు.

"అబ్బ వస్తే వాడే పెట్టుకు తింటాడు. నాకు నిద్ర చాలకపోతే బాగుండదు. అయినా ఇందిర ఏమైంది?"

విసుక్కుంటూ ఆవులిస్తూ లేచింది.

అన్నీ విన్నాడు బలరాం మేడ మెట్లమీదినుండి.

"సినేమా బాగుందేమిట్రా? నిర్మలనికూడా తీసికెళ్ళలేకపోయావ్?.... అహాఁ. బాగా కొట్టుకోడాలవీవున్న పిచ్చరా? అయితే బాగుందన్నమాటే!"

వీధి అంతా విన్పించేట్లు మాట్లాడ్తోంది కొడుకుతో.

"అన్నయ్య సినిమా చూశాడామ్మా? మరి రేపు నాక్కూడా డబ్బు లివ్వవూ?" నిర్మల తాను పడుకున్న చోటునుండే బిగ్గరగా అంటోంది.

బలరాం తిరిగివచ్చి భార్య గదిలోకి వెళ్ళాడు.

"వచ్చారా? ఏదైనా మంచి పుస్తకం ఇద్దురూ, ఇక నాకిప్పుడు నిద్రపట్టదు."

పుస్తకం యిచ్చి, నిట్టూర్చుతూ నిష్క్రమించాడు.

చివర గదిలోనుండి ఉష ఏడుపూ, ఇందిర సముదాయింపూ యింకా



ఒత్తుగా, నిగనిగలాడే,
ఆరోగ్యకరమైన కేశములకొరకు
స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్
కేస్టర్
హెయిర్ ఆయిల్




రోజంతా మీ కేశములను అందంగా, దువ్వినవి దువ్వినట్లే ఉంచేందుకు— స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌ను మీ కుటుంబంలోని వారందరూ మెచ్చుకొంటారు.

స్వస్తిక్ హౌస్‌హోల్డ్ అండ్ ఇండస్ట్రియల్ ప్రోడక్ట్స్, బొంబాయి.

shilpi dm 13/78 tel


దీపావళి శుభాకాంక్షలతో....
ఇంటింటా వాడుతున్న
కల్పనా ప్రొడక్ట్సు
కుటుంబంలో
అందరికీ కావాలి
• కల్పనా స్నో
• కల్పనా ఫేస్‌పౌడర్
• కల్పనా నైల్‌పాలిష్
• కల్పనా సెంట్స్
• కల్పనా బ్రిలియన్‌టైన్
• నవా హెయిర్ ఆయిల్
• గ్లూకోజ్ -డి
M/S.:
కల్పనా ప్రొడక్ట్సు
పాలకొల్లు.

వినవస్తూనే వున్నాయి.

భవానికి నిద్రా భంగం కాదనే ఉషను ఆ చివరి గదిలో నిద్రింప జేయడం జరుగుతోంది.

అయితే లాభం ఏమిటి?

అక్కా చెల్లీ—తోడూ నీడా అనేది అందరికీ వర్తిస్తుందా?

మిగిలిన రాత్రంతా అలో చనలతోనే పచార్లుచేస్తూ గడిపాడు బలరాం.

# 11

"సూర్యం!" వస్తూనే బలరాం మేనల్లుడిని పిలిచాడు

సాయంత్రం అయిదు గంటల సమయం.

"కాలేజీనుండి యింకా రాలేదు." చిట్టెమ్మ సమాధానం చెప్పింది.

"ఏ టైముకు వస్తుంటాడు రోజూ?"

సూర్యంతోగానీ నిర్మలతో గానీ బలరాం మాట్లాడటం చాలా అరుదు. వాళ్ళ విషయాలు అవసరం లేనట్లే వుంటాడు. మరి ఈ రోజు ఇలా ఎందుకు అడుగుతున్నాడో అర్థం కాలేదు చిట్టెమ్మకు.

"మగబిడ్డ....రావటానికీ పోవటానికీ ఓ సమయం ఏమిటిలే?"

"ఎవరికైనా ఓ సమయం అనేది వుండితీరాలి!" కరకుగా అన్నాడు బలరాం.

రాత్రి ఏడిమిడి గంటల వచ్చిన సూర్యం ఆదరాబాదరా అన్నం తినేసి, పూలరంగడిలా ముస్తాబై, చేతిలో నాలుగు పుస్తకాలతో తిరిగి బయటకు బయలుదేరుతున్నాడు.

"ఒరేయ్, ఇలారా!"

హాలులోనే కూర్చునివున్న బలరాం పిలిచాడు.

వణుకుతూ, తడబడుతూ వచ్చాడు సూర్యం.

"ఎక్కడికి?"

"ఒక స్నేహితుడింట్లో చదువుకోవటానికి."

"ఏం, ఇక్కడెందుకు చదవవు?"

"కలిసి చదివితే త్వరగా వస్తుంది మామయ్యా!" అంటూ వెకిలిగా నవ్వాడు.

"ఎవరా స్నేహితుడు? పరబ్బాయి? ఇల్లెక్కడ?"

సూర్యం దగ్గర సమాధానం సిద్ధంగాలేక ఆలోచిస్తున్నాడు.

బలరాం గబగబా సూర్యం జేబులు వెతికాడు, నలభై రూపాయలు దొరికాయి. చేతిలో పుస్తకాలు తీసుకుచూశాడు. క్లాసు పుస్తకం అడుగున దాచబడివున్న చెత్త నవలలు అసభ్య చిత్రాలతో జుగుప్సాకరంగా వున్నాయి.

సూర్యం ముఖాన కత్తివేటుకు నెత్తురు చుక్కలేదు.

"ఫో లోపలికి, నీ బట్టలూ, పుస్తకాలూ ఓ సూట్‌కేస్‌లో సర్దుకుని నాతో రా."

ఆ ఉగ్ర స్వరూపం చూసి బెదరిపోయాడు సూర్యం.

సూర్యంతో కలిసివెళ్ళి, గంట తర్వాత ఒంటరిగా వచ్చిన బలరాంను అయోమయంగా చూచింది చిట్టెమ్మ.

"హాస్టల్‌లో జేర్పించాను. వార్డెన్ నా స్నేహితుడే; కట్టుబాట్లలో వుంచుతాడు."


ముక్తసరిగా అనేసి, వెళ్ళిపోతూన్న బలరాంను విరసనగా చూస్తూ మెటికలు విరిచింది చిట్టెమ్మ.

"ఏం యింటికి వేళకు రావడం లేదని నువ్వుగానీ చెప్పి పుణ్యం కట్టుకున్నావా మహాతల్లీ?"

"నాకేం పని?" చీకాకుగా అన్నది ఇందిర.

"రాత్రి వాడిని ఏదో ఆ కలహం లేవదీసిన దానవు నువ్వేగా?"

డౌటు కాదిది ఔటు




రాక్షసకంఠంతో అరచింది.

ఆమెను మరింత చిందులు వేయించాలనిపించిన ఇందిర చిరునవ్వుతో అన్నది: "ఈ కలహాలకేంగానీ, అతడు బాగుపడే ఏర్పాట్లు జరిగాయి గనుక మీరు సంతోషించాలి కన్నతల్లిగా."

ఆగ్రహంతో చిట్టెమ్మ ముక్కుపుటాలు అదిరాయి.

"ఊఁ, చూస్తావ్‌గా చిట్టెమ్మ తడాఖా?" అంటూన్నట్లున్నాయి ఆ చూపులు.

# 12

"పిక్నిక్ లేదు. పార్టీలేదు. పోనీయండి, మేమే రాజీకి వచ్చాం. కానీ ఈ రోజు పిక్చర్ అయినా కనీసం చూడాలి—లేకుంటే రాం రాం."

భవాని నవ్వింది ఉదయ్ మాటలకు.

ఆమెకు తల దువ్వుతూన్న ఇందిర చురుకుగా చూచింది.

"చెప్పండి—ఔనూ—కాదూ. ఒకేమాట. ఇవిగో టిక్కెట్లు, ఉంచేయనా ఉంచనా?"

ఆ మాట్లాడే వరసా, ఆ నుంచున్న తీరూ చూచి ఫక్కున నవ్వకుండా వుండలేకపోయింది ఇందిర.

"వెళ్ళు ఇందూ, తయారుకా, మరీ మూర్ఖంగా ప్రవర్తించకు," భవాని ఉపదేశించింది.

తనలో తాను ఆలోచించుకుంటూన్న ఇందిర ఎటూ చెప్పకుండా ఇంటకు నడిచింది.

ముఖం కడుక్కోవటానికి బాత్‌రూం వైపు నడుస్తూంటే అప్రయత్నంగా కొన్ని మాటలు చిన్నస్థాయిలో వినవచ్చాయి. అది చిట్టెమ్మగొంతు.

చిట్టెమ్మ సాధారణంగా తగ్గు స్థాయిలో మాట్లాడడం జరగదు గనుక ఇందిర ఆసక్తితో విన్నది ఏమిటో నని కుతూహలంతో.


నిర్మలకు తలదువ్వి రెండు జడలువేస్తూ హితబోధ చేస్తోంది అంత ప్రేమగల తల్లి చిట్టెమ్మ.

"మొద్దల్లే తిండి తప్ప ఏమీ తెలియదేమే తల్లీ నీకు? ఆ ఇందిరను చూడు ఎంత నాజూకుగా ఎంత అందంగా తయారౌతుందో? ఎప్పుడు చూసినా అప్పుడే విరిసిన మల్లెపువ్వులా వుంటుంది."

నిర్మలకు మాట్లాడే తీరిక కూడాలేదు. అతి వికృతంగా కొరుకుతూ మొక్కజొన్న కండె తినడంలో నిమగ్నమై వున్నది.

"మరో నాలుగేళ్ళు ముందు పుట్టివుంటే నాకీ పాట్లేవుండేవి కాదు. నీ మామకే నిన్ను కట్టేసి నిశ్చింతగా వుందును. ఈ రోజుల్లో ఎందరో మేనమామకే పిల్ల నిచ్చుకుంటున్నారు."

"హిహిహీ," సిగ్గుమాలిన నవ్వొకటి నవ్వి, ఖాళీ మొక్కజొన్న విసిరేసి అరటిపళ్ళ హస్తం చేతికి తీసుకుంది నిర్మల.




"ఆ వెర్రి తిండితోనే నీకు తెలివి తేటా లేకుండా పోయినాయే! నువ్వో కాస్త అందంగా అలంకరించుకు తిరుగుతూండు—ఇందిరని చూసి నేర్చుకో."

"ఎందుకూ?"

"ఎందుకా? పిచ్చిమొఖమా!' ఒక్క మొట్టికాయ మొట్టింది. "ఆ రోగిష్టి పెళ్ళాంతో నీ మామ విసిగిపోయి వున్నాడు. నీ అదృష్టం బాగుంటే విన్నే చేసుకుంటాడు. మగవాడు ఎన్నాళ్ళని ఓర్పుగా మడిగట్టుకు కూర్చుంటాడు? మంచమెక్కిన పెళ్ళాం మరణించిన పెళ్ళాం కంటె ఘోరం. ఎన్నాళ్ళని ఇందిరలూ గిందిరలూ సేవచేస్తు పరాయి ఇంట పడివుంటి? ఇల్లూ వాకిలీ చూచుకుని, వేళకింత కూడు వండిపెట్టటానికీ, ఆ పసిదాన్ని పెంచటానికీ, ఆ రోగపు దానికి మందు మాకులూ ఈయటానికైనా మరో పెళ్ళాం అవసరం కదా! అందుకే నిన్ను తెలివి మసలుకోమంటున్నావే తల్లీ!"

కనులు తిరిగినట్లే అయిన ఇందిర గబగబా నడచి బాత్‌రూంలోని స్టూల్‌మీద కూలబడింది.

వినిన విషయం నిభాయించుకొని తిరిగి మామూలు మనిషి కావటానికి చాలసేపు పట్టింది ఇందిర అమాయక హృదయానికి.

తమ్ముడి యింట జేరి అతడి సుఖ నాశనమే కోరుతుందా చిట్టెమ్మ! తన వంటిదే అయిన మరో స్త్రీ కన్నీటితో తన కుమార్తెకు తలంబ్రాలు పోయించుతుందా? ఏమి లోకం!

అక్కకు ఈ విషయం చెప్తే ఆమె గుండె పగలదూ? మనోవ్యధతో మరింత దిగజారదూ ఆరోగ్యం;

బావకు చెప్పే విషయమా యిది!

మరి?

ఇంత ఘోటక విషాన్ని మింగడానికి నేనేమైనా శంకర భగవానుడినా?

ఏమి చేయాలి? అక్కకోసం నేనేం చేయగలను?

ఉష ఏడుపు విన్పించడంతో ఆలోచనలనుండి తెప్పరిల్లి, గబగబా ముఖం కడుక్కొని వెళ్లింది.

అక్కడే కూర్చుని పూలమాల అల్లుతూన్న నిర్మలకుగానీ, గుమ్మం బయటే కూర్చుని వత్తులు చేసుకుటూన్న చిట్టెమ్మకుగానీ చీమకుట్టినట్లు కూడాలేదు.

"ఏం తల్లీ, ఆకలౌతున్నదా?

ఉషను ఎత్తుకుని కనులు తుడుస్తూ అడిగిన ఇందిరను కనులతోనే కాల్చేసేట్లు చూచింది చిట్టెమ్మ.

ఒక చేతితో ఉషను ఎత్తుకుని మరొక చేత్తో హడావుడిగా పాలు కలిపి సీసాలో పోసి తీసుకు పోబోతూన్న ఇందిర పమిట చెరగు తగిలి పాలగిన్నె క్రిందపడి పాలన్నీ నేల పాలయ్యాయి.

చిట్టెమ్మ స్వభావానికి ఆ సంఘటన ఆధారం కల్పించింది.

"అయ్యో, అయ్యో, పాలన్నీ నేల పాలు జేశావు తల్లీ, ఎక్కడైనా కన్నూ మిన్నూ కానితే గదా! ఒకటే వయ్యారాలు, ఒకటే గబగబలు గుబగుబలు!" దీర్ఘాలుతీస్తూ సాధించింది.

"మరేం ఫర్వాలేదు. పనిలో పొరపాటులు జరగవా ఏం?"

నిర్లక్ష్యంగా అనేసి పాలసీసాతో వెళ్ళిపోయింది ఇందిర. ఆమె ఉషకు పాలుపట్టి తిరిగి వచ్చేసరికి ఇంకా చిట్టెమ్మ వాగ్ధాటి అనర్గళంగా అధికార యుతంగా సాగుతూనే వున్నది.

"అవును మరి! ఇంటికైన ఇల్లాలు మంచ మెక్కిందాయె! పరాయి దానికి ఏం జరిగితే మాత్రం ఫర్వా ఏమిటి? తన యిల్లా? తన సంసారమా—నొప్పితోచటానికీ పొదుపు చేయటానికీనీ? ఎవరి సొమ్మోలా పోతేనేం?"

ఇందిర మాట్లాడక, పాలసీసా కడిగి తిరిగి సీసా కాచిన నీటితో నింపసాగింది.

"పాల కుండలాంటి సంసారం అంటారు పెద్దలు. పాలకుండ పగిలినా—పాలు నేలపాలైనా అరిష్టమంటారు. భగవంతుడా, ఏం ఎదురుచూస్తోందో ఈ కొంపకి!"

బాధపడ్డ ఇందిర మనస్సు మౌనానికి తిలోదకాలు యిచ్చింది.

"ఏమిటి వదినా మీ గొడవ? అసలే అక్క అనారోగ్యంగా వుంటే ఎందుకా లేనిపోని అపశకునపు మాటలు? అక్క మనసు చాలా మంచిది. మంచి వాళ్ళనూ, వాళ్ళ సంసారాలనూ దేవుడెప్పుడూ బాగానే చూస్తాడు."

సర్మగర్భంగావున్న ఆ మాటలకు వెంటనే సమాధానం దొరకలేదు చిట్టెమ్మకు.

'ఔరా! నా మాటలను నాకే త్రిప్పికొట్టావా?' పగబట్టిన త్రాచల్లేచూచింది.

"దారిలో అడ్డువచ్చే కంటకాన్ని కాలిలో గ్రుచ్చుకొనక ముందే పీకి పారవేయాలి నిర్మలా గుర్తుంచుకో." అని హితోపదేశం విన్పించింది.

ఇందిర బలరాం వద్దకు నడచింది.

బయట వరండాలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు బలరాం, ఉదయ్.

ఆకాశం రంగు జరీపూల చీరలో అప్సరసలా మెరసిపోతూన్న ఇందిర పైనుండి దృష్టి మరల్చలేక పోయాడు ఉదయ్.

ఆమె చేతులలో అందమైన గులాబి గౌనులో గులాబి పుష్పంలావున్న ఉషను ప్రేమాతిశయంతో చూడ సాగాడు బలరాం.

"బావా! నేను కొంచంసేపు బయటకు వెళ్ళవచ్చా?"

ఆ ప్రశ్న బలరాం ఉదయ్ లిరువురినీ చకితుల్ని చేసింది.

"అవసరమైతే వెళ్ళమ్మా." మృదువుగా అన్నాడు బలరాం.

"అంటీతో మీరూ వెళుతున్నారాండీ, క్రొత్త గౌను వేసుకున్నారు?" అనడిగాడు కూతుర్ని పరిహాసంగా.

"ఔను బావా. మీ చదువు సాగనీయదు. డిస్టర్బ్ చేస్తుంది. సరిగా ఎనిమిదిన్నరకు అక్కకు ఒక మందు యివ్వాలి. ఇవ్వగలరా మీరు?"

"ఓ! ఎక్కడుంది?"

"అక్క గదిలోనే రాక్‌లో రెండవ అరలో మొదటి సీసా. అక్కకు తెలుసు లెండి, అడిగి ఇవ్వండి. మరి, మీరు వేళకు భోజనం చేయండి."

"అరె!" ఉదయ్ కల్పించుకున్నాడు. "ఏదో ఊరువెళ్ళి పోతూన్నట్లే అప్పగింతలు, పదికల్లా మనం వచ్చేయమూ?"

"ఓ! మీరిద్దరూ వెళ్తున్నారా?"

"ఆc. సినిమాకి. వదినగారి అనుమతి తీసుకున్నాం. మరి మీరు అనుజ్ఞ యిస్తే......."

"తప్పకుండా తీసుకువెళ్ళు. పాపం తనను బయట త్రిప్పే వాళ్ళేలేరు.

వెళ్ళమ్మా ఇందిరా మరి ఉష ఎ దుకూ? విసిగించడూ?"

"ఊఁహుఁ. ఉషా ఈజె ండ్‌గాళ్. ఔనా?"

"ఔను ఆంటీ!"

అందరూ నవ్వారు.

"భోజనం సరిగా చేస్తారు బావగారూ?"

"ఓహ్! మీ బావగారేమై ఉషతో సమానమనుకున్నారా?" ఉదయ్ హాస్యం చేశాడు.

"ఒక్క బావగారేమిటి? తి తెలివైన మహామహులంతా పసివాళ్ళా, వరధ్యానం వాళ్ళూవేవట! ఓ సైంటిస్టు గారెవరో కోడిగ్రుడ్డు బదులు వాచీ వేడి నీళ్ళలో వడవేసి, అబ్జర్వేషన్‌కోసం తెచ్చిన కప్పను తినేశారట లెండి."

వకవకా నవ్వేసింది.

ఉదయ్ శృతి కలిపాడు.

బలరాం నవ్వలేదు.

"వెళ్ళంటి మరి త్వరగా, మరలా షో మొదలై పోతుంది."

"వెళ్ళి వస్తాం అక్కా" అంటూ భవానీకికూడ చెప్పి వచ్చింది.

"ఇద్దరి జోడీ బాగున్నది.

మవమలో మాటను భవానితో అన్నాడు తర్వాత బలరాం.

"ఔను, ఒకరోజు వాళ్ళ అమ్మగారిని తీసుకొస్తాడట, నాతో అన్నాడు."

"మంచిదే, కానీ........ వానీ నాదొక్క సందేహం."

"ఏమిటో?"

"ఇందిర ఈ మధ్య చాలా మందకొడిగా వుంటోంది. ఇదివరకు ఎప్పుడూ హాస్యాలూ నవ్వులతో ఇల్లు ఎగర గొడ్తూండేది—ఇప్పుడు నాతో కూడ తూచి తూచి మాట్లాడ్తోంది."

భవానీ చాలసేపు మౌనానంతరం అన్నది:

"పెద్దావిడ—మీ అక్క వున్నారనేమో?"

"ఉదయ్‌తో నిశ్చితం యిష్టమేనా? ఒకవేళ ఆ విషయంలో........?"

"లేదు లేదు. ఇష్టమే, చాలా యిష్టం, నాకు తెలుసు........పిచ్చిపిల్ల ఉషనుకూడ తీసుకుపోయింది."

"అన్నట్టు....నీకేదో మందు యిమ్మనికూడా చెప్పింది."

సరిగా ఈ తరుణంలో చిట్టెమ్మ వచ్చిందా గదిలోకి.

"ఇందిర ఎక్కడికైనా పేరంటానికి వెళ్ళిందా? ఉషనుకూడా వెంట బెట్టుకెళ్ళింది. ఈ కాస్సేపట్లోనే ఎంత చిన్నబోయిందో చూడు ఇల్లు! పసిపాప కళకళలే వేరు!"

ఉషపై ప్రేమవున్నా లేకున్నా, తమ్ముని ఎదుట అలా వగలు ఒలికించితే కానీ తన పబ్బం గడవదు మరి!

తాను భార్య గదిలోవున్న తరుణంలో తమ ఇద్దరి మధ్యకూ వచ్చిన ఆమె అనాగరికతను సహించలేని బలరాం మాట్లాడకుండా వెళ్ళిపోయాడు, మేడమీదికి.

ఆ నిరసనను గ్రహించినా గ్రహించనట్లే నటించింది చిట్టెమ్మ.

"ఎక్కడికి వెళ్ళిందీ ఇందిర?" మళ్ళీ రెట్టించింది.

చెప్పింది భవాని.

"పెళ్ళికాని పిల్ల పరాయి వాడితో పిచ్చరు కెళ్ళడమేమిటి విడ్డూరం? ఉషనుకూడా ఎందుకు తీసుకెళ్ళినట్టూ?"

భవాని మాట్లాడలేదు.

"మొన్న సూర్యంగాడు—చిన్న కుర్రాడు సినేమా కెళ్ళినందుకే అంత గొడవపెట్టి ఇంట్లోనుంచి తరిమించేసింది? మరి ఇదేం పనంట?"

భవాని ఇప్పుడూ మాట్లాడలేదు.

"ఇంట్లో చిన్న పిల్ల నిర్మలవుందే? సినేమా అంటే ఎంత సరదాపో పిచ్చి తల్లికి. ఏం తీసుకెళ్ళితే ఇంతలోనే ధనరాసులు తరిగిపోతాయా?"

"అది ఇంగ్లీష్ సినిమా. నిర్మలకూ మీకూ అర్థమయ్యేది కాదు." కటువుగా అన్నది భవాని.

"ఔనౌను. నా కెందుకు కర్థమౌతుంది? ఇక్కడ నా కర్థం కాని భాగోతాలు చాలా వున్నాయి."

సణుగుతూ పోయింది.

నిస్సహాయంగా నిట్టూర్చింది భవాని.


మా కొనుగోలు దారులందరికి దీపావళి శుభాకాంక్షలు

# అజాంజాహీ ఫాబ్రిక్స్

రిటైల్ క్లాత్ షోరూము

బీసెంటు రోడ్డు

విజయవాడ-2

లాంగ్ క్లాత్ — షీటింగులు
ధోవతులు — చీరెలు
డ్రిల్సు — షర్టింగులు
గృహ సంబంధమైన — ప్రింట్లు
మరెన్నో రకములు — బెడ్ షీటులు

మీరు మిల్లు రేటుకే పొందగలరు

దీపావళి శుభాకాంక్షలతో

ఫోన్ నెం. 75461
రెసిడెన్సు: 77318

# దుర్గా విలాస్

హైక్లాస్ నాన్-వెజిటేరియన్ భోజన హొటలు

ఎయిర్‌కండిషన్ అండ్ రూఫ్‌గార్డెన్

బీసెంట్ రోడ్, విజయవాడ - 520 002

డిన్నర్ పార్టీలకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చెయ్యబడును

బలరాం ఎదుట ఈమె ఇలా లేకిగా మాటలాడదు. వగలాడీలా ప్రవర్తిస్తుంది. అతడికేగానీ ఈ అసలు రూపం తెలిసిందంటే రెప్పపాటులో గెంటి పారేస్తాడు ఇంటినుంచి. అది మరో అపప్రధ.

అందుకే భవానీ భర్తతో ఏమీ చెప్పదలచుకోలేదు.

"కొందరికి పరాయి యిళ్ళపై పడి తినడంలో చాలతృప్తి లభిస్తుంది. కానియ్. ఎన్నాళ్ళు తింటుందో తిననీ" అనుకున్నది.

ఊసరవెల్లి కంటె ఎక్కువగా రంగులు మార్చగల చిట్టెమ్మ మరలా వచ్చింది ముఖమంతా నవ్వు పులుముకొని భవాని గదిలోనికి.

ఆమెకు తెలుసు మరలా బలరాంవచ్చి భార్యతో ఏదో మాటలాడుతున్నాడని, పాతికేండ్లకే భర్తసౌభాగ్యం కరవైన ఆమె మరే పతీపత్నుల సరసతనూ సహించలేదు.

"ఔనురా తమ్ముడూ—ఏపో—రావడం పనిమీదే వచ్చినా మరదలు బొత్తిగా మంచంమీద వుండడం చూచి భరించలేక కాలు కదపలేకపోతున్నాను, కానీ ఎన్నాళ్ళని వుండను. ఇందిరకూడ ఇక వెళ్ళిపోతుంది చదువులకు. నిర్మలను మీకు సాయం వుంచి నేను వెళ్ళిపోతాను మరి!"

భార్యాభర్త లిరువురూ మాటలాడలేదు.

"పిల్లని వదలి నేనూ వుండలేనుగానీ—నువ్వు దానికి మేనమామవే గదా! పరాయి వాళ్ళైతే భయం

ఇప్పుడూ సమాధానం వినరాక శివమెత్తినా పైకి ప్రదర్శించలేదు.

"మీ మొగమాటాలు బంగారంగానూ! మాటలాడరేమర్రా ఒకళ్ళూ?"

"నీ యిష్టం అక్కా, మాటలాడేదేముంది? నాకు మనుషుల సాయంపై ఆధారపడే అలవాటులేదని నీకు తెలుసు. భగవంతుడినే ప్రార్థించే అలవాటు లేని వాటిని నేను. భవానీ మంచమెక్కిన ఈ సంవత్సరం నుండీ ఒంటరిగానే లాగుతున్నాను బండిని."

అభిమాన ధనులైతే అక్కడికక్కడ బుర్ర బద్దలు గొట్టుకు చావ వలసిన మాటలవి.

అయితే చిట్టెమ్మ పథకమే, ఆశలూ వేరు గనుక బలరాం మాటలలోని వ్యంగ్యాన్నీ, మరదలి మౌనంలోని తిరస్కారాన్నీ గ్రహించనట్లే భోళాగా నవ్వేసింది.

"నిజమే తమ్ముడూ, మానవ మాత్రుల సాయమెంతలే, ఏదో అనుకుంటాంగానీ అమాయకంగా. లేకు కు లేదూ దేనికైనా? పదమరి—అన్నం తిందువుగాని."

"తింటాలే. ఇందిరని రానీ పో. మీరంతా తినేయండి. నేను కొంచం చదువుకోవాలి." లేచి వెళ్ళిపోయాడు.

మరదలితో ఒంటరిగా మిగిలిన చిట్టెమ్మ అవకాశం జారవిడుచుకోలేదు.

"భవానీ నువ్వెంత త్వరగా లేస్తే అన్నిముడుపులు చెల్లించుకుంటాను, ఆ వేంకటేశ్వరస్వామికి. మంచంలో పడివుంటే యింట్లో ఏం జరుగుతోందో చూచుకోకుండా వున్నావ్."

అర్థం వివరించమన్నట్లుగా ముఖం చిట్లించింది భవానీ.

"ఎందుకులేమ్మా నేను నా నోటితో అనడం! నా తమ్ముడి కాపురం బాగుపడి మూలవడాలని నా కంటె ఎవరూ కోరుకోవడం లేదేమో? వస్తా, వంటింట్లో పనుంది."


భవానీ మెదడులో ఎనప్పురుగును ప్రవేశింపజేసి తాను యుక్తిగా తప్పుకొన్నది చిట్టెమ్మ.

## 13

ఉదయ్ కారు నడుపుతూనే ఇందిరను పరిశీలించసాగాడు.

"ఒక్క విషయం అడగమంటారా?"

దోటు కాదిది బోటు




"ఊఁ." అతడి దెస చూడకనే అన్నది.

"ఏమిటంత అన్యమనస్కతతో వున్నారు?"

"ఏంలేదు."

"చాలా దీర్ఘాలోచనలో వున్నారు."

"............................"

"క్రొత్తలో మీరిక్కడకు వచ్చినప్పటికీ యిప్పటికీ చాలా మార్పు కన్పిస్తున్నది మీలో. యింటిమీద బెంగ అనుకుంటాను."

"లేదు" పొడిగా నవ్వింది. "నాకు యిల్లూ, స్వంత తల్లీ తండ్రీ, అక్కా అన్నా ఎవరూలేరు, బెంగ పడటానికి."

"సారీ! ఔను వదినగారు చెప్పారు ఒకసారి."

"మరి........ఎందుకో మీరు ముభావంగా వుంటున్నారు. యిలా రమ్మన్నానని నాపై కోపంగానీ లేదుగా?"

"ఛఛ, అదేం లేదే!"

కారును నెమ్మదిగా పోనిస్తూ కొంతసేపు ఏదో ఆలోచనలో మునిగిపోయాడు ఉదయ్.

"చూడండీ, నిజంగా సినిమా చూడాలని కాదు మిమ్మల్ని పిలిచింది. మీతో మాటలాడాలని వుంటుంది నాకు; మీతో స్నేహం చేయమని కోరుతుంది మనసు. అందుకే పిక్చర్ ప్రోగ్రాంకానీ, పిక్నిక్ ప్రోగ్రాంకానీ వేశాను."

ఇందిర కనురెప్పలు ఒకసారిలేచి తిరిగి వాలిపోయాయి.

థియేటర్‌లోకూడ ఇందిర సరిగా సినిమా చూస్తున్నట్లులేదని అనుమానం కలిగిందేది ఉదయ్‌కు.

"ఉష మీతోనేవున్నది. మీ అక్కగారు మందు వేసుకుంటారు; మీ బావగారు వేళకు అన్నం తింటారుగానీ మీరు చిత్రం చూడండి." హాస్యంతో ఆమె అనాసక్తతను ఎగర గొడదామని చూచాడు.

"అహఁ....బాగానే చూస్తున్నాను." తడబడుతూ సమాధానమిచ్చింది, చిట్టెమ్మ మాటలూ పథకమూ మనసును కల్లోలపరచుతూండగా.

"ఉషను యిటివ్వండి నా ఒళ్ళో కూర్చుంటుంది."

ఉష చిత్రం పొడవునా అల్లరి చేయకుండా చిత్రంగా చూస్తూ, ధర్మ సందేహాలు వెలిబుచ్చుతూ గడిపింది.


మధ్య విరామ సమయంలో అన్నాడు ఉదయ్:

"అనుకున్నంత ఇంటరెస్టింగ్‌గాలేదు పిక్చర్, వెళ్ళిపోదామా?"

అంగీకారం తెల్పింది ఇందిర.

"నడవండి. హాయిగా నది ఒడ్డున కూర్చుని వెళ్దాం కొంతసేపు."

దీపావళి శుభాకాంక్షలతో!



అక్కడ ఉష ఆడుకుంటూంటే ఉదయ్ ఇందిరా కబుర్లు ప్రారంభించారు. అంతవరకూ ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరైపోయిన ఇందిరకు ఈ నిర్మల వాతావరణమూ, చల్లనిగాలీ హాయిని కలిగించగా ఉదయ్‌తో చక్కగా మాటలాడింది.

చదువులూ, సినిమాలూ, స్నేహితులూ, సరదాలూవంటి విషయాలపై కొన్ని మాటలు జరిగాక ఉదయ్ హఠాత్తుగా అన్నాడు.

"ఇందిరా, ఒక విషయం అడుగుతాను, ఏమీ అనుకోరుగా?"

"అడగండి."

"రేపుగాని ఎల్లుండిగాని మీరు మా యింటికి రాగలరా? అఫ్‌కోర్స్— వస్తానంటే నేనేవచ్చి తీసుకెళ్తాననుకోండి."

"వస్తానుగాని, ఎందుకు?"

కొద్ది తడవు తటపటాయించినా కడకు చెప్పాడు; "మా అమ్మకు మిమ్మల్ని పరిచయం చేయాలని."

"అలాగే, అక్కను అడగండి."

"అడుగుతా ననుకోండి, మీ అంగీకారం అయ్యిందిగా? మరి కారణం అడగరేం?"

ఇందిర వదనం లజ్జారుణిమతో రాగరంజితమవ్వడం స్పష్టంగా చూచాడు ఉదయ్.

"ఇందూ!"

అతడు ప్రప్రథమంగా చేసిన ఆ చనువైన సంబోధన ఆమెలో సంచలనం కలిగించింది.

"ఇందూ, మన స్నేహం—పటిష్టమైన స్నేహంకంటె బలమైన బాంధవ్యం ఏర్పడాలని నా కోరిక, నీకు యిష్టమేనా?"

ఇందిర గుండె వేగంగా కొట్టుకోసాగింది.

"అందుకే నిన్ను అమ్మకు పరిచయం చేయాలనుకుంటున్నాను ఇందూ. అమ్మ అంగీకరించడంలో కొంత జాప్యం జరగవచ్చు, కానీ నీ అంగీకారం ముందు సంపాదించితే అమ్మను అంగీకరింప చేయగలను. రాజ్యాలు జయించగలను నీ స్నేహబలంతో."

"............................"

"మాటలాడవు యిందూ?"

"అంతకంటె అదృష్టం ఏముంటుంది నా జీవితానికి? కానీ........"

"కానీ ఏమిటి? ఏమిటో చెప్పాలి?"

ఆవేశంగా ఆమె చేతిని అందుకుని చెక్కిలిపై ఆనించుకున్నాడు.

"కొంత వ్యవధి కావాలి ఉదయ్."

"అలాగే, ఆలోచించి నిర్ణయించుకో."

"నిర్ణయం జరిగిపోయింది, కానీ యిప్పట్లో నేను........మీ........"

"ఏమిటి? చెప్పాలి యిందూ, సందేహంవద్దు?"

"మా అక్క సంపూర్ణ ఆరోగ్యవతి అయ్యేవరకూ మీ దానను కాలేను"

కొన్ని నిముషాల అనంతరం అడిగాడు:

"కారణం నేను వినవచ్చా?"

"వినవచ్చు. కానీ నేను చెప్పలేను ఉదయ్," అంటూన్న యిందిర కంఠం ఒణికింది.

ఉదయ్ ఆశ్చర్యంగా చూచాడు.

తన బావకి స్వయంగా అక్క అయిన చిట్టెమ్మ మనసులోని అసహ్యకరమైన ఆశలను యితడికి తెలియజేయడం అసభ్యతగా, నీచనైజంగా వుండగలదని తలపోసింది.

"నీ యిష్టం యిందూ, నీ కోసం యుగాలైనా వేచి వుండగలను, జీవితంలో ఎందరిని కలిసినా, ఎంత చూచినా తన వారు మాత్రం ఒక్కరే—ఒకే వ్యక్తి. నిన్ను చూచిన క్షణంలో నాకు అదే భావం కలిగింది. నీ కోరిక కాదనలేను."

"యిది కోరికకాదు ఉదయ్, అభ్యర్థన. అక్కకూ నాకూ గల అనుబంధం అటువంటిది."

"చెప్పాను కదా నీ యిష్టమని, మరిరేపు మా యింటికి వస్తావా?"

"అలాగే."

యుగయుగాల మిత్రత్వం, అనుబంధం వున్నట్లే అనుభవమైంది ఆ క్షణాన యిరువురికీ.

## 14

ఉషోదయవేళ


ఇందిర పెరటి పూదోటలో తిరుగాడుతూన్నది.

అరమరికలు అంతరించి అతి సన్నిహితంగా వచ్చిన ఉదయ్ స్నేహం అంతులేని అతడి అనురాగం తలపోతలతో ఆనంద రజ్జువులలో ఊయలలూగుతూన్నది ఆమె హృదయం.

అయితే ఆ ఊయల త్రాళ్ళను చిట్టెమ్మ మాటలూ, పథకాలూ నిర్దయగా కోసి వేస్తున్నాయి.



...పొయ్యిలో పడ్డవాడు!




"అక్కా ఎప్పటికి బాగౌతుంది? ఉషయ్ ఆశగా నా కొరకు వేచివుంటాడా? నేను తెలివి తక్కువగా చేతికందిన సౌభాగ్యాన్ని జారవిడుచుకుంటున్నానా?"

బలరాం అటు రావడంతో ఆమె ఆలోచనలు మాని అతడితో మాట లాడ సాగింది.

ఈ దృశ్యం చిట్టెమ్మ కనులకు కంటకమైంది.

"లే భవానీ లే. లే."

అంటూ భవానీని నిద్రలేపింది పద్మాలా.

"ఏమిటి?" విసుగ్గా అన్నది భవాని.

"లే, లేచికూర్చో. ఓసారి అలా చూడు." కొంప మునిగిపోతున్నంత గాభరా ఆమె కంఠంలో.

"అబ్బ, చెప్పరాదూ ఏమిటో?"

నెత్తి కొట్టుకుంది చిట్టెమ్మ.

"ఎంత అమాయకురాలవే తల్లీ! యిలాగైతే సంసారం నిలిచినట్టే!"

ఈ మాటలు భవానీ నిద్రమత్తు నంతనూ వదిలించేశాయి.

కిటికీనుండి బయటకు దృష్టిసారించింది.

బలరాం అటు యిటూ పచార్లుచేస్తూ ఏమిటో మాటలాడుతున్నాడు. అతడికంటె ఎక్కువ ఇందిర మాటలాడుతోంది, గార్డెన్ ఛెయిర్‌లో కూర్చుని. ఎందుకో మధ్యమధ్య గలగలా నవ్వుతూన్నది.

"ఏముందక్కడ? ఏం చూడనూ?" భవానీ అయోమయంగా అడిగింది.

"వెర్రి తల్లీ!" అతి సానుభూతి ఒలికించుతూ ఏడుపు ముఖంతో చూచింది చిట్టెమ్మ.

"ఎలాచెప్తే అర్థమౌతుంది నీకు? నా తమ్ముడు నీ కంటే వెర్రివాడు గనుకే అది అలా ఆడించుతోంది. చూడు ఆ నవ్వులూ ఆ కులుకులూ."

"వదినా!" తీక్ష్ణంగా అన్నది భవాని అదిలించినట్టు.

"నా తమ్ముడూ మరదలూ అని ప్రేమతో చెప్పానమ్మా! వాడసలే వెర్రిబాగులవాడు, నువ్వేమో రోగిష్టివి. ఆ పిల్లచూస్తే అందంతో యౌవనంతో మిసమిసలాడిపోతోంది."

"యిందిర ఎప్పుడూ వాళ్ళ బావతో ఆటలు పట్టిస్తూనే వుంటుంది. ఆయనకి ఉష ఎంతో యిందిరా అంతే."

ఖచ్చితంగా తీక్షణంగావున్న ఆ ధోరణికి చిట్టెమ్మ కొంచం జంకింది. అక్కడే పక్క దుప్పట్లు సర్దుతూన్నట్లు నటిస్తూ గొణుగుడు మొదలుపెట్టింది.

"పెద్దదాన్ని చూస్తూ వూరుకోలేక చెప్పాను. ఆ పైన నీ యిష్టం, నీ యిల్లూ నీ సంసారం, నాదేముంది? సొంత అక్కని—నా చేతికూటికూడా పనికి రానట్లుగా నిన్నరాత్రి ఆవిడొచ్చాక ఆవిడచేత పెట్టించుకున్నాడు అన్నం. యిప్పుడు పొద్దున్నలేస్తూనే మళ్ళా కబుర్లు విరగబడి నవ్వులూనూ, ఏం—, పెళ్ళాం ఎలావుందోనని కొస్త ఈ గదిలోకి రాకూడదూ? అయినా వాకెందుకు లేమ్మా పెద్దదాన్ని ఛాదస్తపు దాన్ని."

విషమంతా గ్రుమ్మరించి నిష్క్రమించింది.

ఒంటరిగా మిగిలిన భవాని హృదయగతి వర్ణనాతీతం. మనస్సున స్థిరత్వం తొలగినవేళ ఎవరు హితైషులో ఎవరు దుర్మార్గులో నిర్ణయించే శక్తిని కోల్పోతుంది మెదడు.

యిందిర సౌందర్యవతి, యౌవనవతి అనే విషయాన్ని యిపుడే గుర్తించిన ఆమె అలాగే మంచం మీదినుండే ఆ యిరువురినీ పరీక్షించ సాగింది.

'ఏమిటో అంత ఎడతెరిపిలేని మాటలు యిద్దరికీ?' అనుమానాంకురం మెల్లమెల్లగా ఎదిగి చిగుళ్ళువేయ నారంభించింది.

హఠాత్తుగా యిందిర లేచి వెళ్లి రెండు నిముషాలలో ఉషతో తిరిగి వచ్చింది. బలరాం యింకా అలాగే తిరుగుతున్నాడు మొక్కలలో.

"నమస్తే డాడీ."

యిందిర నేర్పిన మాటలను చిలక పలుకుల్లాగా అంటూన్న ఆ చిన్నారిని మురిపెంగా చూచాడు బలరాం.

"హల్లో బేబీ డార్లింగ్" అంటూ దగ్గరగావచ్చి ఉషను ముద్దుపెట్టు కునేంతలో ఉష ప్రక్కకు విరగబడడం, బలరాం పెదవులు యిందిర చెంపను చుంబించడం జరిగిపోయింది.

ఒక్క తృటికాలం యిరువురూ శ్వాస స్తంభించినట్లే అయిపోయారు. అంతా చూస్తూన్న భవానికి రక్తప్రసరణ ఆగినట్లే అయ్యింది శరీరంలో. ఆవేశంతో, ఆయాసంతో గుండె ఎగిసి పడింది.

అనుకోని ఘటనా ఘాతంనుండి ముందుగా యిందిర తేరుకున్నది.

"అల్లరి పిల్ల అయిపోయిందిది కొత్తగా. ముఖం కడిగించి, మీకు కాఫీ తెస్తాను బావా," అనేసి వెళ్ళిపోయింది.

'అది ఉద్దేశ్య పూర్వకమైన కృత్యం కాకుంటే బలరాం యిందిరకు 'సారీ' అయినా చెప్పలేదేం కనీసం?'

భవానీ హృదయం మండి పడింది.

అనుమానాగ్ని జ్వాల రగులుకొన సాగింది.

తర్వాత గదిలోనికి వచ్చిన యిందిరతో మనఃపూర్వకంగా మాటలాడ లేకపోయింది భవాని. కనీసం ఉషనుకూడ పలకరించలేదు.

"రాత్రి ప్రొద్దుపోయి వచ్చాను. అప్పటికే నీవు నిద్రపోతున్నావ్ తక్కా."

భవాని మాటలాడలేదు.

గది చిమ్మటానికి వచ్చిన పనిమనిషికి "కాఫీతే నాకు, అయ్యగారికి కూడ మేడమీదికి ఇచ్చిరా" అని పురమాయించింది.

అటు తిరిగి బీర్వాలోనుంచి యిస్త్రీ దుప్పట్లూ, గలేబులూ తీస్తూన్న యిందిర భవాని మాటలను అంతగా పట్టించుకోలేదు. భవాని ముఖంలో, మాటలలో తిరస్కృతిని గమనించలేకపోయింది.

"ఎందుకు నేను తెస్తానుగా? నువ్వులేచి ముఖం కడుగు. నేను పక్కలు మార్చుతాను."

బీర్వా తలుపుమూసి యిటు తిరిగేసరికి నిర్మల తెచ్చిన కాఫీ అందుకుని తాగుతోంది భవాని.

యిందిర కనుబొమలు ముడిపడ్డాయి.

'నిర్మలకు అక్కపై యింత శ్రద్ధ ఎప్పటినుంచీ?'

'నిన్న తల్లిచేసిన హితబోధ ఫలితమా?'

'భగవాన్! అక్క తినే వస్తువులలో ఏ విషమైనా కలపరు కదా కొంపతీసి?'

హృదయం దడదడ లాడి ంది.

'ఈ పిశాచాలను ఎలా ఈ యింటినుంచి తొలగించేది?'

"వుండు. ఈ మాత్ర వే ;కోవాలి."

అప్పటికి మందుల విషయ ం జ్ఞప్తికివచ్చి భవాని ఉదయమే వేసుకొన వలసిన మాత్రలను తీసి తెచ్చింది.

అప్పటికే భవాని కాఫీ క గేసి కప్పు యిచ్చేసింది. నిర్మల వెళ్ళిపోయింది, యిందిరదెవ విరక్తి గా చూస్తూ.

"పారేయ్ ఆ మందులన్నీ కట్టగట్టి, మందులు మ్రింగి, ప్రాణం నిలబెట్టుకుని నేనేం చేయాలి గనుక?'

అరచినట్లే అన్నది, యి ందిరను చూడకనే.

ప్రాప్తించిన యిందిర కొ ; నిమిషాల తర్వాత భవానీ చెంతకు వచ్చి కూర్చుని "ఏమిటక్కా అలాఅన ్వ్?" అని నెమ్మది స్వరాన అడిగింది.

"నన్ను విసిగించకు. ఒం ంరిగా వదిలేయ్ కాస్సేపు." అటు తిరిగి పడుకున్నది.

చాలసేపు నిరుత్తరురాలిగా కూర్చున్న యిందిర మంద్రస్థాయిలో అడిగింది. "నిన్న నేను ఆలస్యంగా వచ్చానని కోపమా అక్కా."

"నా కెందుకు కోపం? ఎవరి జీవితం వాళ్ళది!" చటుక్కున వచ్చింది సమాధానం.

"కాదు. అలా స్వతంత్రం లేదు నేను. నా జీవితం నువ్వే నిర్ణయించాలి. నీ చేతులతో నువ్వే చేయాలి అన్నీ."

"ఊ" భవాని స్వరంలో ేళన.

"బలరామ్‌తో నది ఒడ్డున క ూర్చుని మాట్లాడుతూంటే నిన్న సమయమే తెలియ లేదు. అంచేత కాస్త ఆలస్యమైంది అక్కా. నువ్వు కోప్పడవలసినదేం లేదు. ఇవాళ వాళ్ళ యింటికి కూడా రమ్మన్నాడు. నిన్నడిగి చెప్తానన్నాను."

వింతగా చూసింది భవాని ఇందిర దెస.

ఇందిర వదనం ఎప్పటి లెనే ప్రసన్నంగా వున్నది. ప్రశాంతంగా వున్నది ఆ చిరుహాసం. కల్మష రహితంగా నిర్మలంగా వున్నాయి ఆ నేత్రాలు.

'భ్రమపడుతున్నానా?' అ ) కొలది క్షణాలు మధనపడింది భవాని మనసు.

కానీ ఆమె ఉదయం చూసివున్న దృశ్యం మరి మనసును ఏమాత్రం కుదుటపరచేది కాదాయె!

"నాతో 'నసిమాకు' అని చెప్పారు. నది ఒడ్డున గడిపారు. భేష్! లోకం మెట్టపైనా లేదానన్నమాట! చాల అమాయకురాలననుకున్నాను."

శరాఘాతంలా హృదయంలో గ్రుచ్చుకున్న ఈ మాటల బాధను పైకి కన్పించనీయలేదు ఇందిర.


చిరునగవు చెరగనీయలేదు.

"నువ్వెన్ని తిట్టినా ఫర్వాలేదు. నాపై అధికారమున్నదానివి. కాని ఈ తిట్లన్నీ నీ మరిదిని తిట్టు, అనక స్తాడట. తప్పంతా అతడిది. నాదికాదు."

అని నవ్వేస్తూ, "నీ మన ు బాగుండదని నాకు తెలుసు. అందుకే నిన్ను వదిలి వెళ్ళను న్నాను. నువ్వే బలవంతంగా పంపావ్. కొంచెంసేపు ప్రశాంతంగా పడుకో, నా చింత మాని. నేను ఉషను స్నానం చేయించుకొస్తాను."

అనవసరంగా ఉద్రేకపడుతున్నానా? ఇందిర ఎంత గుణవతో నాకు తెలియదా? మరి ఎందుకీ మధన?

మూకుట్లోంచి ఎగిరి....



అయితే ఉదయం చూచిన దేమిటి?

పొరపాటే నేమో?

బలరాంతో అంత నవ్వుతూ తుళ్ళుతూ వున్న ఇందిర నిన్న ఉదయ్‌తో బయటికి వెళుతూ అంత విచారంగా వున్నదెందుకని మరి?

ఇంకా నిశ్చితార్థమైనా కాని వ్యక్తితో ఆడపిల్ల అంతకంటె అధిక చొరవతో వుండడం సమంజసం కాదే!

ద్వైదీభావంతో సతమతమైన హృదయంతో బలరాంతో కూడ సరిగా మాటలాడలేకపోయింది.

ఏదో థీసిస్ గురించిన ఆలోచనలో వున్న బలరాంకూడ భవానీ ఎదలోని అలజడిని గుర్తించలేకపోయాడు.

"కొంచం తొందరలో వున్నాను భవానీ, అంతా బాగానే వుంది? మందులు వేసుకున్నావ్‌గా? మధ్యాహ్నం త్వరగా వచ్చేస్తానులే."

గబగబా అనేసి వడివడిగా నడచిపోయాడు.

"హుం!" నిరసనగా మూల్గింది భార్య మనసు. 'భార్య ఆరోగ్యం అజమాయిషీ చేయడం కూడా మొక్కుబడి విధిగా భావించే మగవాడు! అర్థాంగితో ఒక నిమిషం మాత్రమే మాట్లాడగల పురుషుడు!'

'ఔను. అందం, ఆరోగ్యం, ఆనందం అన్నివైపులా అందుబాటులో వున్నవాడు ఈ అనారోగ్యపు దానిదగ్గర ఎంతెంతసేపని కూర్చుంటాడు?'

ఇందిర పిక్నిక్ వెళ్ళవద్దంటే మానేశాడు. అంత అధికారం సంపాదించిందా?

ఆనాడు పేకాట ఆడుతూ ఇద్దరూ చేసుకున్న దొంగ సైగలు చూచి కూడా నేను తెలుసుకోలేకపోయానుగదా!

"బావగారూ!" బయట ఇందిర కంఠం విన్పించి ఆసక్తిగా చూచింది.

తొలగిన గుమ్మం తెరనుండి మేడమెట్లవద్ద దృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది.

"వక్కపొడి కూడ మరచిపోయి పరుగెడుతున్నారే ఈ రోజు?"

ఒక చేతితో టైనాట్ సర్దుకుంటూ మరో చేతితో ఇందిర చేతిలోని భరిణను అందుకున్నాడు.

భరిణ మూత తీసి చేతిలోనికి వచ్చిన పదార్థంవైపూ ఇందిరవైపూ మార్చి మార్చి చూశాడు.


చిన్న కప్పపిల్ల!!

ఇల్లె గిరిపోయేలా నవ్వింది ఇందిర.

"ఫర్వాలేదు, నేను నిశ్చింతగా వుండవచ్చు!" అన్నది గుండెపై చేయి ఉంచుకుని.

విసుగ్గా కనుబొమ ముడితో చూడసాగాడు బలరాం, "నిత్యం యూ ి

దీపావళి శుభాకాంక్షలతో...



వర్శిటీలూ థీసిస్‌లూ గురించే ఆలోచించే మీరు ఆ కప్ప పిల్లని కరకరా నమిలేస్తారేమోనని హడలి ఛస్తున్నాను, యిందాకటినుంచీ. ఫర్వాలేదు. మరీ అంత 'అబ్సెంట్ మైండెడ్'కాదు."

యింకా నవ్వుతూనే రెండో చేతిలోని వక్కపొడి భరిణ అందించింది.

"ఇందులో బొద్దింకలుగానీ లేవు కదా!" తానూ నవ్వుతూ వక్కపొడి తీసుకుని అదరా బిదరా వెళ్ళిపోతున్న అతడిని మరలా ఆపింది ఇందిర.

"మాట బావగారూ!"

"ఓహ్! ఏమిటి ఇందిరా నాకీ రోజు అసలే తల మునకలయ్యే పని వుంది."

"అబ్బో. ఇంటి పని అంతకంటె ముఖ్యం బావగారూ! ఏదీ నేనడిగింది" చేయి ముందుకు చాపింది.

"ఏమిటి?"

"చూశారా. మర్చిపోయారు. ప్రొద్దున్న ఎంతగా చెప్పాను?"

"ఓ" గుర్తువచ్చినట్లు చిన్నగా నవ్వాడు. "ఇదిగో జేబులో పెట్టుకొనే మరచి పోయాను." అంటూ కొన్ని వంద రూపాయల నోట్లు యిచ్చేసి గబగబా వెళ్ళిపోయాడు.

ఇందిర వెంటనే ఆ డబ్బు తీసుకుని తన గదిలోకి వెళ్ళిపోయింది.

అంతా ఆద్యంతం చూచిన భవాని మనసు నిస్సహాయ క్రోధంతో ఘూర్ణిల్లింది.

"ఇద్దరూ తప్పుదారిన పడ్డారనడానికి యింతకంటె దృష్టాంతరం ఏ మవసరం?"

భార్యతో అరనిముషమైనా మాట్లాడటానికి సమయం దొరకలేదు; మరదలితో అరగంట హాస్యాలు ఆడుకోవడానికి మాత్రం ఎటువంటి ఆదుర్దాలేదు.

"ఈ నాటకాలు చూడలేక చచ్చిపోతున్నాను తల్లీ, మరీ యింత మోసమా.........ఉప్."

వాపోతూ ప్రవేశించింది చిట్టెమ్మ.

"అయినా నాకెందుకులేగాని లేమ్మా భవానీ, తలదువ్వి జడవేస్తాను."

కంఠంవరకూవున్న దుఃఖాన్ని ఆమె గమనించరాదనే ఉద్దేశ్యంతో పక్కకు తిరిగింది భవానీ.

వదిలే రకమా చిట్టెమ్మ. ఆమె చూడనే చూచింది తనను చూచే భవాని అటు తిరగటం.

"పిచ్చి తల్లీ. అలా మంచాన కళ్ళుమూసుకు పడివుంటే పంచన జేరి వాళ్ళు మంచి కొళ్ళల్లా తినకేం జేస్తారు? కాపురానికే గోతులు తీస్తారు. లేమ్మా భవానీ లే. ఏదీగానివేళ యిప్పుడేం నిద్ర?"

మర్యాదగా కన్నీళ్ళు తుడుచుకుంటూ లేవదీసింది భవానీని.

"తాను పిచ్చిదైపోతున్నట్లు ఆమెకు తెలుసు, నిజంగా తన శ్రేయోభిలాషి గనుకనే అంత బాధపడుతున్నదని" భావించింది భవానీ.

ఇందిర గదిలోకి వచ్చేవరకి చిట్టెమ్మ భవానికి అతిప్రేమగా తలదువ్వుతోంది. నిర్మల అక్కడే కూర్చుని భవాని గదిని వింతగా చూస్తోంది.

"నేమకు పెత్తనం యిస్తే తలంతా గొరిగిందనీ....అయినా నాకెందుకు లేమ్మా."

వుండీ వుండీ అలా ఒకోమాట విసరుతూన్నదల్లా ఇందిరను చూచి తక్కువ నోరుమూసుకున్నది.

ఇందిర ఆశ్చర్యం కెందిసంగా ఆమె కనులే చెప్పుతున్నాయి.

వచ్చిన ఇన్నాళ్ళల్లోనూ చిట్టెమ్మ భవానికి తన చేతితో ఒక గ్లాసెడు మంచి నీళ్ళుకూడా యిచ్చి ఎరుగదు. యిప్పుడు మరి యింత సేవ జేస్తూన్నదంటే!




చిట్టెమ్మ సమక్షంలో చీమలూ జెర్రిలూ ప్రాకుతూన్నట్లుగా అనుభవమైన ఇందిర వెనుదిరిగింది.

"రామ్మారా, వచ్చిన దానవు వెళ్ళిపోతావేం? దా. అయ్యిందా బావని సాగనంపడం వీధి గుమ్మంవరకూ?"

ఇందిర ఆ శ్లేష గ్రహించినా, ఆమెను సరకు జేయనిది గనుక ఎటువంటి బెదురూ లేకుండావచ్చి మందుల అల్మైరా తెరచి భవానికి వేసుకోవలసిన మందు యిచ్చింది.

చిట్టెమ్మ ఎదుట తేలికపడడం యిష్టంలేని భవానీ మౌనంగా తీసుకున్నది.

"ఇక యివన్నీ నిర్మలకి నాకూ చెప్పమ్మా తెలిసేట్టు, ఏవేళకి ఏమేమి యివ్వాలో ఏమిటో, మీ బావకు ఎప్పుడేమి అమర్చిపెట్టాలో. ఎన్నాళ్ళు నువ్వుంటావ్ గనుక పరాయి యింట? పై చదువులేవో చదువుతావటగా?"

ఇందిర విస్మయంగా భవాని దెస చూచింది.

ఆమె ఈ సంభాషణతో నిమిత్తం లేనట్టు గోడలవేపు చూస్తోంది.

"మీ కంత శ్రమ యివ్వదలకోలేదు లెండి! అక్కకు బాగయ్యాక లేచి తిరిగాకనే నేనిక్కడనుండి కదిలేది." పెంకెగా స్థిరంగా అన్నది.

"అహా." చిట్టెమ్మ స్వరంలో వెటకారం, "మంచి సంగతేనమ్మా, చాలా మంచి సంగతి, యేమో—నాకేం తెలుసూ పెళ్ళికాని పిల్ల పరాయి యింట ఇన్నాళ్ళుపడి వుండగలదనీ? చదువో—పెళ్ళో అని వెళ్ళిపోతావను కున్నాను."

"భవానికైతే, ఆడబిడ్డగానీ మీరు నాకు కాదు. నామీద అధికారం చేయకండి. మరి నిర్మల యిక్కడ వుంటుందే అనుకోండి—నిర్మలకు మాత్రం యిది పరాయి యిల్లుకాక తనదేలా ఔతుంది? అహా—ధర్మ సందేహం—అంతే సుమండీ."

చిట్టెమ్మ సమాధానం దొరక్క మరో విషయం పైకి త్రిప్పింది మాటల ఈటెలు.

"అంతే మరి యింటి యజమానికి యిష్టమైన వాళ్ళు ఎలా ప్రవర్తించినా ఫర్వాలేదు. సూర్యం ఆలస్యంగా వస్తున్నాడని యింటినుంచి తరిమించేశావే? మరి నిన్న రాత్రి నువ్వు చేసినదేమిటమ్మా? గురివింద తన నలుపెరుగలేదని ఊరికే అన్నారా పెద్దలు?"

మరి మౌనంగా వుండలేని భవాని బిగ్గరగా కసరుకున్నది.

"ఇందిరా! వదినా! ఏమిటిదంతా అసహ్యంగా? వెళ్ళండి బయటికి. నన్ను బ్రతికుండగా చంపుకొని తింటారా ఏం? కనీసం విశ్రాంతిగా కూడా వుండనివ్వరా?"

"అయ్యో, పడుకోమ్మా పడుకో," చిట్టెమ్మ నిర్మలని వెంటబెట్టుకు వెళ్ళిపోయింది.

ఇందిర చిన్న ఋచ్చుకున్నట్టు నెమ్మదిగా బయటకు నడిచింది.

తన గదిలో కూర్చుని తీ కగా ఆలోచించిన ఇందిర ఊహించగలిగిన విషయం ఒక్కటే.

'నిన్న నేను ఆలస్యంగా రావడం గురించీ, సూర్యాన్ని హాస్టల్లో జేర్పడం గురించీ చిట్టెమ్మ అక్కకు నిష్ఠురోక్తులు విన్పించి వుంటుంది. అక్కకు నా మంచితనం తెలిసివున్నా, చిట్టెమ్మకు నోరెత్తే అవకాశం యిచ్చానని అలా కోపంతో వుడికి పోతోంది.'

కల్మషరహితమైన ఆమె మనసు అంతకంటె అధికమైన అసభ్యమైన ఆలోచనలు కూడ చేయలేక పోయింది.

"ఎవ్వరూ లేనప్పుడు అక్కకు క్షమాపణ కోరుతాను. సరిపోతుంది" అనుకొని శాంత పడింది.

## 15

బలరాం వస్తూనే భవాని గదిలోకి వచ్చాడు. "ఏం చేస్తున్నావ్? ఎలా వుంది?" ఆదరంగా అడుగుతూ దగ్గర కూర్చున్నాడు.

"బాగానేవుంది." భవాని ప్రసన్నంగానే జవాబు చెప్పింది.

"ఉదయం చాలా ఆలస్యమై పోయింది. నీతో సరిగా మాటలాడలేక పోయాను."

"ఏం?"

"ఈ రోజు ఉదయం నావల్ల ఒక చిన్న పొరపాటు జరిగింది. అందువల్ల మనసు పాడైంది."

ఆ మాటలనుబట్టి అతడ ఏ విషయం గురించి మాట్లాడుతున్నాడో భవాని గ్రహించగలిగింది.

"మనసు పాడైతే ప్రయోజనమేమిటి? అటువంటి పొరపాట్లు మరలా జరగకుండా చూడాలి," అన్నది అతడి కనులలోని భావాన్ని చదవడానికి ప్రయత్నించుతూ.

"ఉష నిద్రపోయిందా?" మాట మార్చాడు, ఆ విషయం ఏమిటో ఆమె తరచి అడగనందుకు సంతోషించి.

"అనుకుంటాను."

"ఇందిర ఏదీ, కన్పించదేం?"

"ఎందుకూ?"

"బజారు పనివుందట!"

"ఓహో!"

"డబ్బుకూడా నా దగ్గర ఉదయమే తీసేసుకుంది. అదేమిటో కొని తెచ్చేవరకూ మాత్రం 'సస్పెన్స్' అట. ఏమైనా నువ్వంటే చాలా ప్రేమలే."

పూర్వంవలెనే నిర్మలంగా కల్మష రహితంగావున్న ఆ మాటల వెనుక గల మనసును అనుమానించినందుకు పశ్చాత్తాపపడుతూ తనను తానే నిందించుకున్నది భవాని.

'ఛ, అబల అయిన ఆడదానికి అనుమానం కంటె పెద్దదైన జబ్బు వుండదు', అని లోలోన వగచింది.

భవానీ బలరాంకు కాఫీ ఫలహారాల ట్రేతో వచ్చిన ఇందిర బయటి నుండే అడిగింది.

"లోపలికి రావచ్చా?"

"రా ఇందూ" బలరాం అన్నాడు.

ఆమె ముఖం వ్యాకుల పరితమై కన్పట్టింది భవానికి.

"కూర్చో ఇందూ రా," అన్నది ఉదయపు క్రోధాన్నంతనూ విస్మరించి.

ఇందిర తప్పని సరిగా కూర్చున్నదే కానీ మాటలాడలేదు ఎవరితో.

"అబ్బ, నువ్వలా మూగిగా వుంటే బాగుండదు ఇందూ.... అన్నట్లు యిందులో ఏమీ కప్పలూ, వాన పాములూ వగైరా లేవు కదా? నీ చెల్లెలు చేసిందో తెలిసిందా ప్రొద్దున్న?"

"ఆఁ ఆఁ, నేను చూస్తూనే వున్నాను. దాని బుద్ధే అంత, కొంటె కోణంగి."

ఇందిర నవ్వలేదు; పెదవి కదుపలేదు.

"ఏమిటా లోచిస్తున్నావ్ ఇందిరా?" బలరాం అడిగాడు.

"బావా! యింటిలో ఆసరాగా మీ అక్కగారూ నిర్మలా వున్నారు. యిక నా అవసరం లేదనుకుంటాను?"

పిడుగు పడినట్లే చూచారు భవానీ, బలరాంలు.

"నువ్వు....నువ్వు లేకుంటే ఉష ఏమవ్వాలి? కానీ....మా కోసం నీ చదువు మానుకొని నిన్నిక్కడ వుండమని కూడా అనలేను ఇందిరా, ఉష భవిష్యత్తును ఎంత కోరుతున్నానో నీ భవిష్యత్తునూ అంతగానే కోరుకుంటున్నాను. కానీ—ఎవరినైనా వంట మనిషి కోసం ట్రై చేస్తాను."

"నా చదువు కంటె నాకు అక్క ఆరోగ్యమే ముఖ్యం. వచ్చే సంవత్సరమైనా చదువుకోవచ్చు. కానీ...."

"కానీ?"

"ఇంట్లో చాలా మందిమి వున్నాం. అందుకనీ....మీకేమైనా ఇబ్బందిగా వుందేమోనని."

"కాదు, నువ్వేమిటో దాస్తున్నావ్, చెప్పమ్మా ఇందూ?"

"ఏమీలేదు బావా, మీరూ అక్కా ఇద్దరూ వుండమంటే వుంటాను. అభ్యంతరమైతే వెళ్ళిపోతాను."

బలరాం అయోమయంగా చూడసాగాడు.

భవాని కల్పించుకున్నది—ప్రస్తుతం ఆమె మనసులో ఏ అనుమాన మాలిన్యతా లేక స్వచ్ఛంగా సరళంగా వున్నది.

"ఏమీ లేదు లెండి. మీ అక్క స్వభావం మీకు తెలిసినదేగా? ఏదో అంటుంటారు! నేనూ సర్దిచెప్పలేను."

"ఓస్. అంతేనా? పెద్దవాళ్ళ ఛాదస్తాలు పట్టించుకోకూడదు ఇందిరా, అయినా ఆవిడెన్నాళ్ళుంటుందిలే—వెళ్ళిపోతుంది."

"ఛ, ఆవిడెందుకు వెళ్ళాలి? నా ఉద్దేశ్యం...."

"ఏమీలేదు కానీ తయారుగా త్వరగా, ఈ రోజు ఉదయ్ పిలిచాడుగా? మార్కెట్‌నుంచి అటేవెళ్లి వచ్చేద్దాం."

"వచ్చేసరికి ఆలస్యమై పోతుందని ఆలోచిస్తున్నాను, అక్క...."

"పర్వాలేదు. ఉషను తీసుకుపోదాం, త్వరగా వచ్చేద్దాం. ఏం భవానీ?"

"ఓ!"

ఇందిర తన నిమిత్తం కొని తీసుకు రాబోతున్న వస్తు వేమిటా అని ఆత్రతగా ఎదురుచూచింది భవానీ, చిట్టెమ్మ సణుగుడును సరకు జేయక.

"బాగుంది వెర్రి తల్లీ, ఇద్దరూ కలని షికార్లు కొడుతూంటే చూస్తున్నావా?"

"వాళ్ళకి అడ్డుకాకుంటే నిర్మల నెందుకు తీసుకుపోలేదు వెంట? అద్దనేగా సూర్యంగాడిని యింటినుంచి తరిమేసింది? రేపో మాపో ఏదో వంకన నన్నూ తరిమేస్తుంది."

ఔననీ కాదనీ కూడ అనలేదు భవాని.

అయితే, ఖాళీ చేతులతో, నిద్రపోతున్న ఉషతో వచ్చిన భర్తనూ చెల్లెలినీ చూచిన భవాని మెదడులో తిరిగి పాము పిల్లలు ఆడుకోసాగాయి.

ఇద్దరూ కలిసి బయటకు వెళ్ళటానికే అలాగ నావద్ద నాటకం ఆడేరా? అన్నివందల డబ్బు ఏంచేసి వచ్చాడు? దాచుకున్నదేమో?

అనుమానాలు అసూయకు దారితీస్తాయి.

ఆడదానికి అసూయ కుష్టురోగాన్ని మించిన అసహ్యకరమైన జబ్బని తెలిసీ భవాని ఆ అసూయకు లోబడి పోయింది.

ఆమెలోని అనుమానాంకురం కొమ్మలూ రెమ్మలూ వేస్తూ దినదిన ప్రవర్ధమానం కాసాగింది.

ఉదయ్ యింట జరిగిన మర్యాదా విశేషాలూ వగైరా బలరాం భార్యకు విన్పిస్తూంటే ఇందిర సిగ్గుతో తన గదిలోనికి జారుకున్నది.

అయితే అనుమాన పిశాచి బాధకులోనైన భవానికి ఇదికూడ అపార్థానికి ఆస్కారమిచ్చింది.

'ఆ రేగిన తలా, దొంగ చూపులూ నేను పసిగడతానేమోనని అలా పారిపోయి దాక్కున్నట్లుంది;'

"మంచి రోజున ఉదయ్‌ను వాళ్ళమ్మగారినీ మనింటికి భోజనానికి రమ్మన్నాము. ఎల్లుండి ఆదివారం గనుక ఎల్లుండే వస్తామన్నారు."

"మంచిది."

విర్లిప్తంగా విరాసక్తిగావున్న భవాని ధోరణికి విస్మితుడయ్యాడు బలరాం.

"ఏం భవానీ అలా వున్నావేం?"

"ఏమీలేదు....ఇందిర పెండ్లి వెళ్ళిపోతుంది. ఇక మీపై నేనూ పాపా యిలా భారంగా ఎలా గడిపేది? పోనీ నేను మా నాన్నగారి దగ్గరకు వెళ్ళిపోనా ఉషతో? మీరు హోటల్‌లో భోంచేసి నిశ్చింతగా మీ స్టడీస్‌తో గడపవచ్చు."

"భవానీ" బాణం దెబ్బ తిన్నట్లే గిలగిల లాడాడు.

"కనీసం కంటి చూపుతోనైనా తృప్తిపడుతున్నాను. నువ్వెక్కడో వుంటే నేనెలా బ్రతుకుతాను?" ఆమె తలను తన ఒడిలోనికి తీసుకుని నిమురుతూ మాట్లాడసాగాడు.

"నువ్వు తిరిగి బాగాలేచి తిరిగే రోజుకోసం ఎంతగా నిరీక్షిస్తున్నానో భవానీ, మరలా మనం పూర్వంలాగా హాయిగా........రాత్రీ పగలూ తెలియకండా........"

అతని చేతులపై తన చేతులు వేసి పట్టుకుంది భవాని.


అతడుచ్చరించే ప్రతి ఒక్క మాటా గుండెలలోతునుండి వస్తున్న నిజంలాగా తోచింది.

'తనపై భర్తకు ప్రేమ నశించలేదు, పూర్వంలాగే అతడి హృదయమంతా తానే నిండివున్నది; భగవాన్ ఎంత దయామయుడవు; యింతకంటె గొప్పతనం అదృష్టం ఏముంటాయి స్త్రీకి? ఈ ప్రేమను యిలాగే నిలుపు. నేనెంత అదృష్టవంతురాలిని? నా మనసును చిన్నది చేయకు; నా బుద్ధిని హీనం చేయకు; నాలో అల్పానుమానాలను అంకురించనీయకు.' నిశ్చింతగానున్న ప్రాణం విదుర మాత్ర సహాయం లేకనే నిద్రపోయింది.

## 16

భార్యాభర్తల అన్యోన్యతా, అక్కచెల్లెండ్ర అనురాగమూ ఏమాత్రమూ సడలకపోగా తన పెత్తి బుద్దేబయలు పడినదని గ్రహించిన చిట్టెమ్మ చింతాక్రాంతయై మార్గాంతరాలు వెదుకుతూండగానే కొన్ని రోజులు నిర్మలంగా నిరుపద్రవంగా గడిచాయి.

మధ్య మధ్య ఉదయ్ రాకపోకలు ఆమెను మరింత నిప్పును త్రొక్కిన కోతిని చేస్తున్నాయి. బుద్ధి వెర్రి తలలు వేస్తోంది.




కూతుర్ని బాగా ముస్తాబుచేసి, "మామయ్యకు ఈ కాఫీ యిచ్చిరామ్మా" అంటుంది.

కూతురు వచ్చి మామ తనదెస కన్నెత్తికూడా చూడలేదనిచెప్తే మనసు మారెమ్మలా మండిపోతుంది.

"మామయ్య స్నానానికి వస్తున్నాడు, తువ్వాలు సబ్బు అన్నీవున్నాయో లేదో చూడమ్మా" అని పంపుతుంది.

నిర్మలను అల్లంత దూరంలో చూస్తూనే స్నానం సంగతి విరమించుకుని వెనుదిరిగిపోతాడు బలరాం.

నిరాశతో నిస్త్రాణ పడరాదని తనను తానే హెచ్చరించుకుంటుంది చిట్టెమ్మ.

"మరో నాలుగేళ్ళు ముందైనా పుట్టావ్ కాదే; మీ మామకు ఈడూ జోడూగా వుందువు. పోనీ మీ మామకు నీకు ఈడైన కొడుకైనాలేడు. నా కొచ్చాయి పాట్లు, నీకు సంబంధాలు వెతకలేక."

బలరాం భోజనానికి వచ్చిన వేళలో అతడు వినవలెననే ఉద్దేశ్యంతోనే ఈ మాటలు విసురుతోంది చిట్టెమ్మ ఒకనాడు.

బలరాం అసహనంగా ఉగ్రంగా చూచాడు.

"అక్కా! అలా మాట్లాడటానికి నీకు సిగ్గులేదూ?" ఆదిలించినట్లే అన్నాడు.

"ఏరా బాబూ, నేనేమన్నానూ?"

"పిల్లలతో అటువంటి మోటు మాటలు మాట్లాడితే వాళ్ళకు నీపై గౌరవమే ముంటుంది? నీలాంటి కక్కుర్తి రకాలే ఎవళ్ళో యిలాంటి సంబంధాలు కల్పించి వుంటారు. మేన మామా, మామ కొడుకూకూడ అన్నతో సమానం తెలుసుకుంటే. మాటిమాటికీ పెళ్ళి పెళ్ళి అని ఎందుకా పిల్లని చిన్నబుచ్చుతావ్?"

భోజనం చేయకుండానే వెళ్ళిపోయాడు.

తమ్ముడు అంతచేటు మందలించగలడని ఊహించని చిట్టెమ్మ చిన్నబోయిన ముఖంతో కూర్చుని పోయింది. కారణం తెలియకుండానే నిర్మలకు ఏడుపు వచ్చేసింది.

## 17

"ఇందూ!"

సరాసరి తన గదిలోనికి వచ్చేసిన ఉదయ్‌ను తెచ్చిపెట్టుకున్న కోపంతో చూచింది ఇందిర.

"అందరూ చూస్తారని సిగ్గుకూడా లేదా?"

"ఎందుకూ? లైసెన్స్‌కోసం ఏర్పాట్లన్నీ జరుగుతున్నాయిగా?"

"వాల్లే, ఎందుకొచ్చినట్టూ?"

"క్వొశ్చన్ పేపర్ నీకు దొంగతనంగా జేరవేయటానికి."

"ఏమిటీ?"

"ఆఁ." చనవుగా కూర్చుంటూ అన్నాడు.

"ఈ రోజు మా అమ్మ వస్తోంది. ఆవిడఢిగే ఉల్టా సీదా ప్రశ్నలన్నిటికీ టకటకా చెప్పేసేయి. ఫస్టుక్లాస్ కొట్టేస్తావ్."

"ఫరెగ్జాంపుల్?"

"ఆఁ....గారెలూ, అరిసెలూ చేయడం వచ్చా అంటే 'ఓ యస్. వందమందికి' అనేసేయ్. అలాగే వంట వచ్చా అంటే...."

"ఔనౌను. 'ధాన్యం దంపటం వచ్చా' అంటే 'ఆఁహుఁ ఆఁహుఁ' అంటూ దంపుళ్ళ పాటకూడా పాడేనా?"

"ఓ యస్. అటువంటి వాటికి స్పెషల్ మార్క్సువుంటాయి."

"చాలుగానీ నడు బయటికి."

"ఎవరమ్మా వచ్చారూ?" అంటూ చిట్టెమ్మవచ్చి ఓ చూపు విసిరిపోనే పోయింది.

"ఆహా! ఆహా! పెండ్లి చూపులకు వందలు వందలు ఖర్చులతో హోటేలు సామాన్లు దిగిపోతున్నాయి. అదృష్టముండాలమ్మా అదృష్టం—అమ్మా అయ్యా లేకుంటేనేం?" అంటూ భవానీ గదిలో వెళ్లి మెటికలు విరిచింది.

భవాని మాట్లాడలేదు.

ఉదయ్ తల్లి శ్యామలాంబ ఆర్భాటంగా వచ్చింది కారులో, ఇద్దరు నౌఖర్లతో.

బలరాం ఎదురువెళ్ళి తీసుకొచ్చి భవాని గదిలో కూర్చుండబెశాడు. గంటసేపు మాటలూ, నవ్వులూ సంతృప్తిగా దొర్లిపోయాయి.

నిశ్చయం జరిగి పోయింది.

శ్యామలాంబ కాబోయే కోడలు ఇందిరకు వెయ్యి రూపాయలు ఇచ్చింది కానుకగా.

త్వరలో ముహూర్తం చూడమనికూడా అన్నది.

"నా దొక్కమాట." ఇందిర అన్నది. "ఒక సంవత్సరం తర్వాత మాత్రమే పెళ్లి జరుగుతుంది. ఇది నా ప్రార్థన."

శ్యామలాంబ అర్థంగానట్లు చూచింది.

ఉదయ్ బలరాంలు కారణం వివరించారు.

"సరే మరి. త్వరగా కోడలని మా కోడల్ని మా కిచ్చేయండి భవానీ గారూ" అన్నది శ్యామలాంబ నవ్వుతూ.

భవాని ఇందిరదెస కృతజ్ఞతగా చూచింది.

ఉదయ్ ఎవరూ చూడకుండా కన్ను గీటాడు ఇందిరకు.

"పోనీ, మీకు అభ్యంతరమైతే వద్దు లెండి. వివాహం త్వరలోనే జరుపుతాం. మా అవస్థ మేం పడతాం." అన్నాడు బలరాం.

"అయ్యయ్యో అదేం మాట? ఆ మాత్రం అర్థం చేసుకోలేనా?" మన స్ఫూర్తిగానే అన్నది శ్యామలాంబ. "సంవత్సరం ఎంతలో తిరిగి రావాలి? ఈ లోగా ఉదయ్ స్టడీస్‌కూడ పూర్తౌతాయి. ఇదీ ఒక విధంగా మంచిదే."

"థాంక్స్."

"ఉదయ్ వస్తూనే వుంటాడు. అమ్మాయిని అప్పుడప్పుడు పంపించు తూండండి."

"తప్పక, మీరుకూడ ఎప్పుడనుకుంటే అప్పుడు రండి. ఇదీ మీయిల్లే" భవానీ బలరాంలు ముక్త కంఠంతో చెప్పారు.

నిష్క్రమించే ముందు యిల్లంతా చూడటానికి లేచింది శ్యామలాంబ.

"తీసుకెళ్లు ఇందిరా" అన్నది భవాని.

భవానీ—ఉదయ్—బలరాంలు యిక్కడ కబుర్లలో పడ్డారు.

వంట గదిలోకి వచ్చిన శ్యామలాంబ ఆశ్చర్యంగా చూచింది చిట్టెమ్మనూ, నిర్మలనూ. గుర్తుపట్టింది.

"మీరూ....మీరూ...."

"ఔనమ్మా, నా తమ్ముడే బలరాం."

"నాకు తెలియదు."

"ఇప్పుడు తెలిసి చేసేదేముంది లెండి. అయినా మా నిర్మలకి మీరు కాదన్నంత మాత్రాన పెళ్ళి కాకపోదు."

ఉష నిద్రలేచిన సవ్వడి విని ఇందిర అటు వెళ్ళడంతో అవకాశం దొరికి, స్వేచ్ఛగా వాగసాగింది చిట్టెమ్మ.

"అబ్బాయే యిష్టపడనప్పుడు ఏం చేస్తాం చెప్పండి?"

"ఔను లెండి, ఎర్రగా బుర్రగా వుండి నాలుగు ఇంగ్లీషు ముక్కల కోసం ఆశపడిన వాళ్ళంతా యిలాగే బోర్ల పడ్తూంటారు."

"ఏమిటీ?"

"ఔనమ్మా. అసలు సంగతేమంటే...." అటు యిటు చూచి ఎవ్వరూ లేరని నిర్ధారణ చేసుకున్నాక గుసగుసలతో శ్యామలాంబకు చెవిలో చెప్పింది. "........దాన్ని ఎలాగైనా వదిలించుకోవాలని భవాని ఉదయ్‌కు అంట గడు తోంది. దానికి మాత్రం ఈ యిల్లు వదలాలని లేక వంకలు పెడ్తోంది! ఇదీ అసలు సంగతి!"

శ్యామలాంబ కనుబొమలు పైకిలేచి అక్కడే వుండిపోయాయి. కను గ్రుడ్లు కంటి రెప్పలు కప్పలేనంత పెద్ద వైపోయాయి.

ఎవరితో మాట్లాడకుండా రుసరుసలాడుతూపోయి కారులో కూర్చున్నది.

"ఏమిటమ్మా?" అని ఉదయ్ ఎంత బ్రతిమాలినా చెప్పలేదు.

"ఇంటికి పద చెప్తాను, భర్తకంటే పరాయి యిల్లు ప్రేమైన కారణం ఏమిటో? ఎవరో?"

బలరాం బ్రతిమాలాడు, భవానీ అభ్యర్థించింది. లాభం లేకపోయింది.

"మీ అమ్మాయి విషయం మీకే తెల్సు. మాకు శీలంగల పిల్ల ముఖ్యం." ఇంటికి జేరుతూనే ఆమె కొడుకుపై విరుచుకు పడింది.

"ఈ ముదనష్టపు సంబంధం నీకెక్కడ నచ్చింది? ఆ పిల్లబావతో...." చిట్టెమ్మ ఎక్కించిన విషమంతా కక్కింది.

"ఛఛ. లేదమ్మా, తన కూతుర్ని చేసుకోలేదనే అసూయతో వాగి వుంటుంది."

"చూద్దాం, ఏడాది గడువున్నదిగా? ఇప్పుడు మాత్రం ఏ నిశ్చయాలూ స్నేహాలూ పనికిరావు, నీ క్షేమం కోరే చెప్తున్నాను."

"ఎందుకు ఏడాది తాత్సారం? ఇప్పుడే తేల్చుకుంటాను." అంటూ బయటకు నడిచాడు ఉద్రేకంతో ఊగిపోతూ ఉదయ్.

"నా వెంట సినిమాకు రావడానిక్కూడా బావ అనుమతి తీసుకున్నది ఇందుకేనా?" అతడిలోనూ అనుమానానికి అంకురం పడింది.

## 18

స్మశాన నిశ్శబ్దం ఆవరించివున్న యింట చిట్టెమ్మ రాబందులా ఆనందంగా తిరుగుతోంది.

బలరాం మేడ దిగలేదు.

ఇందిర గది తలుపు తీయలేదు.

భవానీ కన్నీటి ధారలకు ఆపులేదు.

రాత్రి తొమ్మిదిన్నరవరకు అలా గడిచింది.

ఉషకు పాలు కలిపి తీసుకుపోవడానికి ఇందిర తప్పని సరిగా తలుపులు తెరచి బయటకు వచ్చింది.

"నీకు ఓ యిల్లూ వాకిలీ ఏర్పరచాలనుకున్న పాపానికి వాళ్ళకీ ఉపవాసాలూ ఏడుపులూ రాశాయి. ... ళ్ళు. పెళ్ళి అన్నాలు తినిపించు యిద్దరిచేతా, నీ ఉసురుకు వాళ్లు చచిపోగలరు ... ప్లి. తల్లీ—నా తమ్ముడినీ మరదలినీ బ్రతికించమ్మా."

రాక్షసిలా అరుస్తూన్న చిట్టెమ్మను నిస్త్రాణగా చూచింది ఇందిర. ఆమెకు తెలుసు—ఇదంతా చిట్టెమ్మ చలువ అని.

"వెళ్లు తల్లీ వెళ్లు. ఇకనైనా నా తమ్ముడి వెంట పడటం మాను."

భవానిని ఎంత బ్రతిమిలాడినా ఇందిర మార్చలేకపోయింది.

* * *

"అక్కా నాపై కోపమా?

"కాదే, నాకు నా పైనే కోపం, నా కొచ్చిన రోగంపైననే కోపం. ఈ రోగంవల్లనేగా అందరిలో యిలా ... లుచనై పోయింది? వెళ్ళు వెళ్ళు. నన్ను విసిగించకు. నాకు ముఖం చూపకు."

దుఃఖం దిగమింగుకున్న ఇందిర మేడమీదికి నడిచింది.

ప్రాణంలేని కట్టెలా పడివున్నాడు బలరాం మంచంమీద. చిట్టెమ్మ వాగుళ్ళు వింటూనే వున్నాడు.

"బావగారూ."

కదలికలేదు.

మరింత దగ్గరగా వెళ్లి అతని మంచం దగ్గర క్రిందకూలబడి వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

"నాకు చేతనైన సేవచేయాలని వచ్చి.... మిమ్మల్ని ఎంత అవమానాలలో ముంచాను."

బలరాం మాట్లాడలేదు.

అతడిచేయి ఆమె శిరస్సును నిమరసాగింది.

"బావా! లేచి అన్నం తినండి. అక్క ఆరోగ్యం అసలే...." మాటలు పూరించలేక మరింత దిగ్గుర్లి ఏడవసాగింది.

"ఊరుకో ఇందూ. నీ కొచ్చిన అవమానం ముందు నా ఆరోగ్యాలూ బాధలూ ఏ మాత్రం?"

"లేవండి. నా ఖర్మనాది. మీరు అన్నంతిని, అక్కకూడా ఎలాగైనా తినేట్లు చేయండి."

"ఇందిరా! దేవతవు కదమ్మా, ఇంతవమానం భరించి యింకా యిలా మాకోసమే యిదౌతున్నావ్. ఇంకా ఎవళ్ళు ఈ ఘోరమైన...."

"బావగారూ, ప్లీజ్, మనం అనుకోనుకూడావద్దు ఈ నీచ విషయాలు. నిజం నిలకడమీద తేలుతుంది. మీరు లేవండి."

"ప్లీజ్ ఇందిరా, నన్ను వదిలేయమ్మా, నీవు వెళ్లి పడుకో. మీవూరు వెళ్ళిపోయి హాయిగా చదువుకో. ఎందుకు నీకీ నిష్కారణ నిందలు?"

"మీరు లేవండి. అక్కకోసం, ఉషకోసమైనా మీరు లేవాలి."

"నరు."

మెట్లు దిగివస్తూన్న ఆ యిద్దరినీ జుగుప్సతో నిందా పూర్వకమైన చూపులు చూస్తూ నిలబడివున్నాడు ఉదయ్.

అతడిని చూచిన బలరాం అడుగు ముందుకు సాగకనిలబడిపోయాడు. ఇందిర చూపులు నిర్మలంగా వున్నాయి.

"ఉదయ్!" అన్నది వినిపించీ వినిపించని స్వరంతో.

"ఔను. ఉదయ్‌నే. థాంక్స్, గుర్తించావు. నీ అసలు రూపం యిది అయితే నాతో నాటకం ఎందుకాడావ్?"

"ఉదయ భాస్కర్రావ్!" కర్కశంగా సంబోధించాడు బలరాం, "ఇంతంత విద్యావంతులమై యిటువంటి నీచపు అనుమానాలా? ఎవరు నీకీ విషం ఎక్కించారు?"

"నీ స్వంత అక్క" నిరసనగా అన్నాడు, "అయినా ఎవరో చెప్పడం దేనికి? ఇప్పుడు నేను చూస్తూన్నదేమిటి? ఇదివరలో చూచినా అర్థంచేసుకోలేకపోయాను! సరాగాలకూ సయ్యాటలకూ అక్కమొగుడూ, సంసారానికి అసలు మొగుడూ కావాలా? వ్వా రెవ్వా."


అతడి మాటలు పూర్తి ఔతూండగానే బలరాం దూకినట్లేవచ్చి ఎడాపెడా వాయించాడు.

"గెటౌట్. గెటౌటాఫ్ మై హౌస్."

అంతలోనే ఘొల్లున భవానీ ఏడుపు వినిపించింది.

"ఉషా, ఉషా! తల్లీ ఏమైందే నీకు?"

అందరూ అటు పరుగెత్తారు.




భారతదేశంలో పేరుగాంచిన
అన్ని మిల్లుల వస్త్రాలు
మీకు నచ్చే... మీరు మెచ్చే
ఎన్నో రంగురంగుల
నూతన డిజైనులకు
మా షోరూముకు
విచ్చేసి
హోల్‌సేల్
ధరలకే
మీ సొంతం
చేసుకోండి!
PHONES
హెడ్ఆఫీస్: 4001.
నివాసం: 755.
బ్రాంచి: 355.
Bachi
శ్రీనివాసా క్లాత్ ఎంపోరియం
హోల్‌సేల్ & రిటైల్ కట్‌పీసెస్ క్లాత్ మర్చంట్స్
మేనేజింగ్ పార్టనర్: కబ్బాల అపారావు
హెడ్ ఆఫీస్: భీమవరం-2. బ్రాంచి: ముస్లింవారివీధి, అమలాపురం.

ఉష మెలికలు తిరి గోతూ కనుగ్రుడ్లు విపరీతంగా త్రిప్పుతోంది. ఏడ్వలేనట్లుగా ఎక్కిళ్ళు వస్తు న్నాయి గొంతులో నుండి.

"అబ్బే పసిపిల్లలకు చ్చే నొప్పిలే అది. తగ్గిపో తుంది." నిర్మలంగా నిర్వికారంగా అంటోంది చి మ్మ ఏ మాత్రం ఖంగారు ప్రదర్శించకుండా, దగ్గరకైనా రాకుండా.

"ఇటువంటి స్థితిలో ంత నిదానం ఎలా సాధ్యం; నిర్మల ఆ ఎదుటి గదిలోనే అంత ప్రశాంతంగా ఎలా నిద్రపో గల్గుతోంది?' అన్నట్లు చూచాడు ఉదయ్.

బలరాం ఏమీ మాట్లా కుండా ఉషను భుజాన వేసుకుని పరుగెత్తాడు బయటికి. అందరూ అనుసరి చారు.

ఉదయ్ కారు తలుపు తెరిచాడు.

అటు చూడనుకూడ చ డని బలరాంను అర్థింపుగా అన్నాడు: "ప్లీజ్ ఇటువంటి సమయంలో కాదు పట్టింపులు. రండి, త్వరగా జేరదాం."

మాట్లాడకుండా అంతా కారులో సర్దుకున్నారు.

భవానికంటె మిన్నగా ఏడుస్తోంది ఇందిర.

"ఇప్పుడే నేను పాల పట్టి మీ దగ్గరకు వచ్చాను బావా. ఇంతలో ఏమైంది?" ఉష తల నిమురు గా అన్నది.

"ఆహా!. ఎంత ప్రేమ ఒలికిస్తున్నావ్ తల్లీ? ఇంకా అనుమానమేమిటి? ఆ పాలల్లో ఏం కలిపావో ఆ ల్లని అడ్డు వదిలించుకోవటానికి?"

"వదినా? నేనా?" నిస్తా ణగా వెనక్కు జేర్లబడింది ఇందిర. "భగవాన్ ఏం పాపం చేశాను యిన్ని నిం దలు నా నెత్తిన?" క్రుళ్ళి క్రుళ్ళి ఏడ్వసాగింది.

చూస్తూనే డాక్టర్ "ఏ తినరానిది తిన్నది. నా శక్తి కొలదీ ప్రయత్ని స్తాను." అన్నాడు.

ఉష గదిలో డాక్టర్ల చేతులలో వున్నది చావుబ్రతుకులతో పోరాడుతూ. బయట అందరూ ఎవరికివారు ఆత్రంగా ఎదురుచూస్తున్నారు, ఏడుస్తూ. భవానినీ బలరాంనూ ఓదార్చేవారున్నారు.

ఇందిర అందరికీ దూరంగా వెలివేసినట్లు నిలబడివున్నది. ఆమెను పట్టించుకున్నవారే లేకపోగా వుండీ వుండీ చిట్టెమ్మ విషపు చూపులు విసురుతున్నాయి.

భవాని ఏడ్చి ఏడ్చి శోలిపోతూన్నది.

"అక్కా, ఏడ్వకు, నీ మంచి మనసే ఉషను కాపాడుతుంది. ఏడ్వకు అక్కా" తానూ దుఃఖిస్తూనే భవానిని ఓదార్చడానికి చేరువకు వెళ్లింది ఇందిర.

"పిశాచీ! తాకకు నన్ను. దూరంగా పో," రౌద్రంగా అరిచింది భవాని.

"అక్కా!!!"


"ఇంకా నీ నక్క జిత్తులు నమ్ముతుందిటే? అక్కా అక్కా అంటూ పంచకుజేరి ఎంత ఘాతుకాని కొడిగట్టావ్?" చిట్టెమ్మ పురాణం విప్పింది.


దీనంగా జాలిగా అందరివైపూ చూచింది ఇందిర.

అందరి ముఖాలూ ధరణీ కఠినముఖమై వున్నాయి.

ఇందిర కనులు తుడుచుకుంటూ భవానిదెస స్థిరంగా చూచి నమస్కారం చేస్తూ అన్నది

"అక్కా, నేనెప్పుడూ భగవంతుని అంతగా తలచలేదు. మంచితనమే దైవమని నమ్ముతూ వచ్చాను. కానీ ఈరోజు మాత్రం అంటున్నాను, దైవమే వుంటే ఉష బ్రతికి నా నెత్తిమీదినుండి ఈ నింద తొలగించాలి. పసిపాపలు దైవ స్వరూపులే అయితే ఉష కోలుకొని ఏం జరిగిందీ చెప్పాలి. ఆ దైవం చెప్పించాలి!"




రెండు గంటల తర్వాత డాక్టర్ బయటికి వచ్చారు, "ప్రమాదావస్థ దాటింది. ఉదయం స్పృహవస్తుంది."

అంతా తేలిగా నిట్టూర్చారు.

"ఇది విషప్రయోగం, పోలీస్ కేస్...."

"డాక్టర్, ప్లీజ్, నువ్వు నా స్నేహితుడివి. పిల్ల దక్కింది. అంతే చాలు. ఆర్భాటం చేయకు అసలే నేను మతిలేకవున్నాను" అన్నాడు బలరాం అసహనంగా. ఆందోళన స్థితి తగ్గి అందరూ తేలికగా నిశ్వసించారు.

"ఇందిర ఏదీ" ఆరాగా అడుగుతూ చూచాడు ఉదయ్.

అప్పుడందరికీ ఆమె అజవచ్చింది. ఆ చుట్టుపట్ల ఎక్కడా లేదు.

"ఇంటికి పోయిందేమో మొహం చెల్లక," అన్నది చిట్టెమ్మ.

ఉష ప్రమాద స్థితి దాటిందనీ బ్రతుకుతుందనీ డాక్టర్లు చెప్పాక చిట్టెమ్మ లోని చైతన్యం కొంత తగ్గడం గమనించాడు ఉదయ్.

"నేను ఓ గంటలో వస్తాను," అని వెళ్ళిపోయాడు ఉదయ్.

బలరాం యింటలేదు ఇందిర. ఇల్లు ఖాళీగావున్నది. అంత యింట్లోనూ పిశాచిలా తిరుగుతూన్న సూర్యం ఉదయ్‌ను చూచి భీంగారు పడసాగాడు.

"ఏం చేస్తున్నావ్? నువ్వెప్పుడొచ్చావ్?" ఉదయ్ తీక్ష్ణంగా అడిగాడు.

"ఇప్పుడే, ఆ అ, ఇందాక.."

"రాత్రి ఉష ఆరోగ్యం పాడైంది—అప్పుడే ఇక్కడున్నావ్గా? మాతో రాలేదేం మరి?"

"లేదు. నే నిప్పుడే వచ్చాను."

"డామిట్, నేను రాత్రి యింటికి వస్తూన్న సమయంలోనే నువ్వు నాకంటె ముందు రావడం చూచాను. నువ్వు ఉష గదిలోకి వెళ్ళటం చూచాను."

షర్ట్ పట్టుకుని రెండు తగిలించుతూ, "నడు నాతో" అని కార్లో పడవైచి తీసుకుపోయాడు.

## 19

కర్మసాక్షి ఆగమనం తెలుపుతూ తూరుపు తెలతెలవారుతూన్నది.

కనులు మూస్తూ తెరుస్తూ అటు యిటు కదులుతూన్న ఉష మంచం చుట్టూ జేరివున్న అందరూ ఉదయ్ రాకతో తలెత్తి చూచారు.

సూర్యంను షర్టుకాలర్ పట్టి ఈడ్చుకువచ్చి ఉదయ్ బలరాం కాళ్ళపై పడవేశాడు.

"మామయ్యా క్షమించు", భోరుమన్నాడు సూర్యం.

బలరాంకూ భవానీకి ఏమీ అర్థం కావడంలేదు. పూర్తిగా తెలివివచ్చిన ఉష "ఆంటీ" అంటూ ఇందిర కోసం నలువైపులా చూస్తూ అంతలోనే సూర్యాన్నిచూచి "బాబోయ్ చంపేస్తాడు" అని బిగ్గరగా ఏడ్వసాగింది.

"ఏమిటమ్మా ఏమిటి?" బలరాం కుమార్తెను గుండెకు హత్తుకుంటూ అడిగాడు.

"సూరిగాడు చంపేత్తాడు డేడీ", ఏడుపు అధికమైంది. బలరాం అయోమయంగా చూడసాగాడు.

"చెప్పు, ఏం జరిగింది?" అంటూ సూర్యాన్ని రెండు కొట్టాడు ఉదయ్.

"అయ్యో నాయనా వాడేం చేశాడూ...." రంగంలో కురకపోయిన చిట్టెమ్మను "మర్యాదగా నోరుమూయ"మని చెప్పాడు.

"చెప్పారా రాస్కెల్."

పక్కలో ఓ పోటు పొడిచే సరికి సూర్యం దణ్ణాలుపెట్టాడు బలరాంకూ ఉదయ్‌కూ.

"చెప్తానుగానీ నన్నేం చెయ్యరుగా?"

"చెయ్యం."

"ఇదంతా మా అమ్మ చేయించింది, అత్త రోగిష్టిదే గనుక....నిర్మల నిచ్చి మామకు మళ్ళీ పెళ్లి చేయాలంటే ఈ పిల్లనికూడా అడ్డుతీసేద్దామన్నది. రాత్రి అందరూ ఎక్కడెక్కడోవుంటే నాకు ఉష ఒక్కతే దొరికింది. నేను చాల రోజులుగా జేబులో పెట్టుకు తిరుగుతున్నాను అదనుకోసమే."

"నోట్లో మందుపోసి నీళ్ళుపోసి ముక్కు మూసేసేడు డేడీ," ఉష చెప్పింది.

బలరాం, భవానీ ఎవరికివారే మ్రాన్పడిపోయారు.

"ఏదో తమ్ముడూ బుద్ధి గడ్డితిని...." కాళ్ళు పట్టుకున్న చిట్టెమ్మను విదిలించాడు బలరాం.

"పో పాతకీ, జన్మలో నాకు ముఖం చూపకు."

"ఛీఛీ, నువ్వూ ఒక ఆడదానివేనా?" అక్కడవున్న నర్సు అన్నది.

"ఇందిర ఏది ఉదయ్? అందరం కలసి ఆ దేవతను నిందించాం. ఈ పాపానికి నిష్కృతిలేదు." డగ్గుత్తికతో అన్నది భవానీ.

"ఇంకెక్కడి ఇందిర? ఇదిగో ఈ ఉత్తరాలు ఇక్కడి హెడ్‌నర్సు కిచ్చి వెళ్ళిందట."

బలరాం ఆత్రతగా చదివాడు.

"బావగారూ,

క్షమించండి, నేనే పాపమూ చేయలేదు. ఎవరి మనసున శంక వున్నా మీ మనసున వుండదని తెలుసు. ఈ స్వార్థ కలుషిత సమాజంలో నేను యిమడలేను. చనిపోను. అంత పిరికిదానను కాను. నా సేవలు ఎక్కడ అవసరమో, ఎక్కడైతే స్వార్థ త్యాగానికి ప్రతిఫలంగా దూషణ నిందలు వినిపించవో అక్కడికి పోతున్నాను. రెడ్‌క్రాస్ సంస్థలోజేరి, ఆర్తుల—పీడితుల సేవకు అంకితమైన జీవితాన్ని సార్థకం చేసుకుంటాను. నా కోసం వెదకవద్దు. బాధవద్దు, అక్క ఆరోగ్యం జాగ్రత్త. ఉషకు ఆశీస్సులు. మీనుండి తండ్రి ప్రేమను పొందిన,

—ఇందిర."

"ఉదయ్,

గుడ్ బై. నా విష్క్ర మణకు మీరెవరూ బాధ్యులుగా ఊహించు కొని బాధపడవద్దు. ధనం మహానుభావులం కాదు. మహర్షులం కాదు. రాగద్వేషాస యాంకితమైన మనుగడకై వచ్చిన మట్టి బొమ్మలం—మామూలు మనుష్యులం. అంతే. మీ స్థానంలో నేనున్నా ఆ విధంగానే ప్రవర్తించే దాననేమో! నేనెవరికీ అవసరం లేదు. నా కెవరూలేరు అందుకే పోతున్నాను.

—ఇందిర."

"లేదు ఇందూ, నువ్వు నాకు కావాలి. వస్తున్నా. ఎక్కడున్నా వెదకి తెచ్చుకుంటాను, నీవు లేనిదే నేను తిరిగిరాను." శపథంపట్టి వెళ్లి పోయాడు ఉదయ్.

"అక్కా,

అంతా నా దురదృష్టం ఎంత ప్రేమించావో అంతా అసహ్యించు కున్నావ్ నన్ను. చిన్నమ్మ నిర్మలను నీ స్థానంలో నిలబెట్టేయత్నం చేస్తున్నది. ఆమె నోటినుండే స్వయంగా విన్నాను. అందుకే ఉషనూ బావనూ అంటే కంటికి రెప్పలా కాచే దాన్ని. నేను తన దారికి అడ్డు అని గ్రహించిన ఆవిడ నాపై నీలో విష బీజాలు నాటింది. బావతో నేను ఏ అరమరికలూ లేకుండా మాట్లాడినమాట నిజమే. అయితే నేను యువతినని మరిచిపోయాను. నాకూ తండ్రీ అన్నా వుంటే బావలాగే ప్రేమగా 'అమ్మా ఇందూ' అని పిలిచే వారేమో నన్పించేది. ప్లోసీయ్. నీ ఆరోగ్యం జాగ్రత్త. అలా ఒక మూలగదిలో వుండకు నలుగురిలో కలియడానికి ప్రయత్నించు. త్వరగా కోలుకుంటావు. నీ కోసం వీల్ఛెయిర్ కొనాలని ప్రయత్నిస్తే సిద్ధంగా దొరక లేదు. కొద్ది రోజులలో రావచ్చు, దాని ఉపయోగంతో కాస్త యిల్లంతా తిరిగి చూచుకుంటూండు.

—ఇందిర."

ఇందిర తప్పు తీసుకున్న కారణం ఇదా?

ఎంత నీచంగా ఆలోచించింది తాను!

ఉషోదయవేళ పూల మొక్కల నడుమ తిరుగాడే వేళ ప్రతి పువ్వులో ఇందిర ముఖం కన్పిస్తుంది బలరాంకు. ఆమె ఛలోక్తులు చెవులలో గింగురు మంటాయి.

"గుడ్ మానింగ్ డేడీ" అంటూన్న ఉష ముఖంలోనూ ఇందిరే కన్పించుతుంది అతడికి.

"ఉదయ్మంచి ఏమైనా ఉత్తరం వచ్చిందా?" అనడిగి భార్యకు ఒకటే సమాధానం చెప్తాడు రోజూ—

"ఉత్తర మెందుకు? ప్రతి ఉషస్సునా వచ్చి ఇందిర నాతో కబుర్లు చెప్తోంది. ఇందిర వెంట ఎప్పుడూ ఉదయ్ వుంటాడు." □




# ప్రమోద
## పిల్లల మాస పత్రిక

సంపాదకుడు :
ధనికొండ హనుమంతరావు

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో, ఎన్నికచేసిన ఉత్తమ కథలతో, పిల్లలందరికీ ప్రమోదాన్ని కలిగిస్తూ వస్తున్న పిల్లల మాసపత్రిక.

ధారావాహికంగా వెలువడుతున్న సాహసోపేతమైన రంగుల సీరియల్ 'కపాలదుర్గం' ప్రమోదలో ప్రత్యేక ఆకర్షణ!

పాఠకుల మెదడుకు మేతపెట్టే, రూ. 250/- బహుమతుల పజిల్స్ మరో ఆకర్షణ!!

ఇప్పటికి 8 సంచికలు విడుదలయ్యాయి.

ఏజంట్లు లేనిచోట డిపాజిట్టు కట్టగల సమర్థులైన ఏజంట్లు కావాలి!

విడిప్రతి రూ. 1-25 :: సం॥ చందా రూ. 15/-

ఇతర వివరాలకు :



ప్రమోద
41, స్టేషన్ రోడ్
మద్రాసు - 600 024.